APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఆదివారం | 29 మార్చి 2026 | సంపుటి : 17 | సంచిక : 201 | పేజీలు : 12 | వెల : 5/-



మరోమారు పెరిగిన బంగారం ధరలు

2లో

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

# రేవంత్‌రెడ్డికి గాడిదలు, తొండలే దోస్తులు!

## సీఎం భాషాశైలిపై కేంద్ర మంత్రి బండి విమర్శలు



- రేవంత్ మాటలను ప్రజలు గమనిస్తున్నారని వెల్లడి
- భాష మార్చుకోకపోతే భారీ మూల్యం తప్పదని హెచ్చరిక
- అవినీతిని పట్టుకోవడంలో ముఖ్యమంత్రి పూర్తిగా విఫలం
- కవితకు ప్రజాదరణ ఉంటే ఆదరిస్తారని బండి ఆశీస్సులు

**కరీంనగర్, నీలగిరివార్త :**

కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపి పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో

మిగతా 2వ పేజీలో...



# పొంగులేటికి మైనింగ్ పొగ

- మంత్రి కంపెనీ అక్రమాలను పట్టించుకోరా
- నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోంది
- మైనింగ్ వ్యవహారంలో హౌజ్ కమిటీకి హరీష్ రావు డిమాండ్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

అక్రమ మైనింగ్ ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. అక్మ మైనింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపించారు. అసెంబ్లీలో మైనింగ్‌అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రవ్యాఖ్యలు చేశారు. 'కంచె చేను మేసినట్లు... రక్షకుడే భక్షకుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుతోంది' అని విమర్శించారు. నగరం నడిబొడ్డున

మిగతా 2వ పేజీలో...



# ట్రంప్ మరో రణభేరి!

- నెక్స్ట్ టార్గెట్ క్యూబాపై యుద్ధం
- హెచ్చరికలు జారీ చేసిన ట్రంప్
- ఇరాన్ బలహీనపడిందని వ్యాఖ్యలు
- అనుకున్న సమయానికన్నా ముందే యుద్ధం ముగింపు
- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో

2లో



## భద్రాచలంలో గవర్నర్ దంపతులు

- వైభవంగా శ్రీసీతారామ పట్టాభిషేకం
- వేడుకలో పాల్గొన్న గవర్నర్ శుక్లా
- భద్రగిరి మార్ట్ ప్రారంభోత్సవం

2లో



## మారనున్న ఆస్కార్ వేడుకల వేదిక

- 2029 నుంచి పీకాక్ థియేటర్‌లోకి మార్పు

2లో

# మూసీ ప్రక్షాళనే ముఖ్యం!

- అడ్డుకున్న వారికి ప్రజలే బుద్ధి చెబుతారు
- మూసీ కాలుష్య నిర్మూలనే మా లక్ష్యం
- దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం
- ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటన

**రంగారెడ్డి, నీలగిరివార్త :**

రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా

మిగతా 2వ పేజీలో...



## తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

- గత పదేళ్లలో క్రీడలను పట్టించుకోని ప్రభుత్వం
- ఎల్బీ స్టేడియంలో ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో

## చిన్నారులకు తొలిముద్ద

- పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- అంగన్‌వాడీలకు సొంత భవనాలు
- అంగన్‌వాడీ కార్యకర్తలకు సెల్‌ఫోన్లు అందచేత
- పాల్గొన్న మంత్రులు సీతక్క కొండా

2లో

# దేశంలో మరో కొత్త ఎయిర్‌పోర్టు

- నోయిడా జేవర్‌లో అతిపెద్ద విమానాశ్రాయం
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ
- నోయిడా మూఢత్వాన్ని చెరిపేసినట్లు వ్యాఖ్య
- భారత్‌పై యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే..



ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచిం దని మోదీ పేర్కొన్నారు. విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మ కాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో




పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ మాట్లాడారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో

మిగతా 2వ పేజీలో...

# పోలీస్ శాఖపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

- నియామకాల్లో తీరని జాప్యం
- ఆర్టీసీ, బిసి, సంక్షేమంలోనూ కాంగ్రెస్ సర్కార్ అదే వైఖరి
- అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్

**హైదరాబాద్, నీలగిరివార్త :**



పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అంతకు ముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. పోలీస్ నియామకాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. వడ్డించేవాడు మనవాడు అయితే ఎక్కడున్నా లడ్డూ వస్తుందని అంటారు.. కానీ ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడే వారు పోలీసులు అని.. రాష్ట్రం కోసం సమాజం పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులను కేసీఆర్ ఎంతగానో గౌరవించారని అన్నారు. 40, 50 పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. కొన్ని జిల్లాలకు మాత్రమే టీఏలు, డీఏలు ఇస్తున్నారని తెలిపారు. ఏడు టీఏ బిల్లులు, మూడు సరెండర్ లీవులు, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పోలీసుల భద్రత పథకాన్ని ఒక లక్షకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కన బెట్టారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులకు ఈహెచ్ఎస్‌ను ఇంప్లిమెంట్ చేస్తలేరని పేర్కొన్నారు. 2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని అన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే 400 కోట్ల బ్జడెట్‌ను ఎందుకు తగ్గించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. పెంచాల్సిన బ్జడెట్ ఎందుకు

మిగతా 2వ పేజీలో...

# జర్నలిస్టుల సంక్షేమంలో ముందున్నా

- గతంలో ఉమ్మడి ఎపిలో అనేక కార్యక్రమాలు చేపట్టా
- వారికి ప్రాధాన్యక్రమంలో భూములు ఇస్తాను
- సోషల్ మీడియా వ్యక్తిత్వ హననంపై ఆందోళన
- ఐజెయూ సమవేశంలో సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ, నీలగిరివార్త :**




జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడడంలో తానే ముందున్నానని, ఉమ్మడి ఎపిలో అయినా, విభజిత ఎపిలో అయినా అనేక సంక్షేమ చర్యలు చేపట్టామని సిఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ 11వ ప్లీనరీ సమావేశాల ప్రారంభ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి కాలంలో సోషల్ మీడియా ఓ పెద్ద సవాలుగా మారిందన్నారు. కొందరు వ్యక్తులు కేవలం అసభ్యకరమైన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి, ఇతరుల వ్యక్తిత్వ హననం చేయడానికే సామాజిక మాధ్యమాలను వాడుతున్నారని మండిపడ్డారు. 'తప్పుడు ప్రచారాలతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఇది దేశానికి చాలా ప్రమాదకరం. దీనిని ఎలా నియంత్రించాలో, ప్రజలను ఎలా చైతన్యపరచాలో మనమందరం ఆలోచించాలి. రాబోయే ఒకటి రెండేళ్లలో 3వ స్థానానికి, 2038 నాటికి 2వ స్థానానికి, 2047 లేదా 2050 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా మన దేశం ఎదిగే అవకాశముందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపోతే గతంలో హైదరాబాద్‌లో ప్రెస్ క్లబ్‌లకు, జర్నలిస్టులకు విలువైన ప్రాంతాల్లో భూములిచ్చామన్నారు. అమరావతిలోనూ పాత్రికేయుల నివాసాల కోసం భూమి కేటాయించేందుకు సానుకూలంగా పరిశీలిస్తామని భరోసానిచ్చారు. మండల రిపోర్టర్లకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించడం సహా జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రమాద బీమా సౌకర్యాన్ని

మిగతా 2వ పేజీలో...


## ఆర్‌బిఎల్ కుంభకోణంలో 139 కోట్ల లావావేవీలు



- 13మందిని అరెస్ట్ చేసిన పోలీసులు
- సైబర్ నేరగాళ్లతో చేతులు కలిపిన బ్యాంక్ సిబ్బంది
- నేరగాళ్లతో బ్యాంక్ మేనేజర్, క్యాషియర్ చేతులు కలిపినట్లు గుర్తింపు
- సుమారు 2వేల మందితో నిందితుల నెట్‌వర్క్
- మరికొంత మంది కోసం పోలీసులు గాలింపు

2లో

## అయోధ్య యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం



- అగ్నికి ఆహుతయిన పందిళ్లు
- ప్రమాదంలో ప్రాణనష్టం లేదని వివరణ
- ప్రది ఫైరింజన్లతో అదుపులోకి మంటలు
- లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం
- ఘటనపై దర్యాప్తునకు ప్రత్యేక బృందం

2లో

## సర్కారు చేతిలోకి హైదరాబాద్ మెట్రో



- అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదం
- మెట్రో విస్తరణకు మార్గం సుగమం
- తీర్మానం ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్
- మెట్రో విస్తరణకు కేంద్ర సహకరించాలని విజ్ఞప్తి
- జనాభా అవసరాలకు అనుగుణంగా మెట్రో సేవలు

2లో

# మరోమారు పెరిగిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం, వెండి ధరల్లో అంచనాలకు అందని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గత రెండు రోజులుగా ధరల్లో ఓ మోస్తరు మార్పులు కనిపించినప్పటికీ నేడు అనూహ్యంగా భారీ స్థాయిలో ధరలు పెరిగాయి. భారత్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర సగటున రూ.2,500 మేర పెరిగింది. కిలో వెండి ధరలో రూ.5 వేల మేర పెరుగుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (మార్చి 28) ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,090కు చేరుకుంది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధర రూ.2,510 మేర పెరిగింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.2,300ల మేర పెరిగి రూ.1,35,750కు చేరుకుంది. కిలో వెండి ధర నిన్నటితో పోలిస్తే రూ.5 వేల మేర ఎగబాకింది. ప్రస్తుతం రూ.2.5 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ 24 క్యారెట్ల పసిడి ధర 4,492 డాలర్ల వద్ద కదలాడుతోంది. ఔన్స్ వెండి ధర 69 డాలర్లుగా ఉంది.

# ఆర్‌బిఎల్ కుంభకోణంలో 139 కోట్ల లావావేవీలు

**13మందిని అరెస్ట్ చేసిన పోలీసులు.. సైబర్ నేరగాళ్లతో చేతులు కలిపిన బ్యాంక్ సిబ్బంది**



**కరీంనగర్, నీలగిరివార్త :** కరీంనగర్ కేంద్రంగా సాగుతున్న ఒక భారీ అంతర్జాతీయ సైబర్ నేరాల నెట్‌వర్క్‌ను కరీంనగర్ పోలీసులు ఛేధించారు. స్థానిక ఆర్‌బిఎల్ బ్యాంకును వేదికగా చేసుకుని సుమారు 139 కోట్ల రూపాయల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. 'ఆపరేషన్ క్రాక్ డౌన్'లో భాగంగా సాగించిన ఈ విచారణలో మ్యూల్ అకౌంట్ల ద్వారా సాగుతున్న ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటివరకు బ్యాంకు సిబ్బందితో సహా మొత్తం 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మోసంలో విస్తుపోయే నిజం ఏమిటంటే, సాక్షాత్తు బ్యాంకు మేనేజర్ , క్యాషియర్ నేరగాళ్లతో చేతులు కలిపారు. సైబర్ నేరగాళ్లు వివిధ ప్రాంతాల్లో బాధితుల నుండి కొట్టేసిన సొమ్మును ఈ బ్యాంకులోని కరెంట్ అకౌంట్లలోకి మళ్లించేవారు. నిందితులకు సహకరించినందుకు గాను బ్యాంకు సిబ్బంది భారీగా లబ్ది పొందినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నిందితులు సుమారు 2,000 మందితో ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి, కమిషన్ల ఆశ చూపి సామాన్య ప్రజల పేరుతో ఖాతాలను తెరిపించారు. ప్రతి లక్ష రూపాయల లావాదేవీకి అకౌంట్ హోల్డర్‌కు రూ. 2,000 కమిషన్ ఇస్తూ, వారి ఖాతాలను కేవలం ఒక ముసుగులా వాడుకున్నారు. బ్యాంకులోని కరెంట్ అకౌంట్ల ద్వారా జరిగిన ఈ వందల కోట్ల లావాదేవీలు పోలీసులకు అనుమానం కలిగించాయి. ఖాతాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించగా, దేశవ్యాప్తంగా జరిగిన సైబర్ నేరాల సొమ్ము ఇక్కడికే చేరుతున్నట్లు నిర్ధారణ అయింది. ఈ అక్రమ సొమ్ము కేవలం దేశానికే పరిమితం కాకుండా చైనా , దుబాయ్ వంటి దేశాలకు కూడా మళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆర్‌బిఎల్ బ్యాంకుతో పాటు నగరంలోని మరో రెండు మూడు ప్రైవేట్ బ్యాంకుల్లో కూడా ఇదే తరహా అక్రమాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ప్రస్తుతం అరెస్ట్ అయిన 13 మంది నిందితులను విచారిస్తున్న పోలీసులు, ఈ చైన్ నెట్‌వర్క్‌లో ఉన్న మరికొంత మంది కీలక వ్యక్తుల కోసం గాలిస్తున్నారు. ప్రజలు తమ బ్యాంకు ఖాతాలను ఇతరులకు వాడటానికి ఇచ్చి అనవసరమైన చిక్కుల్లో పడకూడదని, తక్కువ శ్రమతో వచ్చే అదనపు ఆదాయం వెనుక పెద్ద మోసాలు ఉండవచ్చని కరీంనగర్ పోలీస్ యంత్రాంగం హెచ్చరిస్తోంది. 'ఆపరేషన్ క్రాక్ డౌన్' ద్వారా ఈ నెట్‌వర్క్ మూలాలను పూర్తిగా ఛేదిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

# మారనున్న ఆస్కార్ వేడుకల వేదిక

**2029 నుంచి పీకాక్ థియేటర్‌లోకి మార్పు**



**లాస్‌ఏంజిల్స్ :** ప్రపంచ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'అకాడమీ అవార్డ్స్' ఆస్కార్ ఒక చారిత్రాత్మక మార్పునకు సిద్ధమవుతోంది. దశాబ్దాలుగా హాలీవుడ్ వేదికగా జరుగుతున్న ఈ వేడుకలు, 2029 నుంచి లాస్ ఏంజిల్స్ డౌన్‌టౌన్‌లోని కొత్త వేదికకు మారనున్నాయి. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ప్రకటించిన వివరాల ప్రకారం, 2029 నుంచి 2039 వరకు పదేళ్ల పాటు ఈ వేడుకలు లాస్ ఏంజిల్స్ లైవ్ కాంప్లెక్స్‌లోని 'పీకాక్ థియేటర్'లో జరగనున్నాయి. ఇందుకోసం ప్రముఖ వినోద సంస్థ తో అకాడమీ ఒప్పందం కుదుర్చుకుంది. 2001 నుంచి ఆస్కార్ వేడుకలకు ఆతిథ్యం ఇస్తున్న హాలీవుడ్ బౌలేవార్డ్ లోని 'డాల్బీ థియేటర్' యుగం, 2028లో జరగబోయే 100వ వార్షికోత్సవ వేడుకలతో ముగియనుంది. అప్పటివరకు ఈ వేడుకలు ఎబిసి ఛానల్‌లోనే ప్రసారవ-ువుతాయి. అయితే, 2029 నుంచి 2033 వరకు జరిగే ఆస్కార్ వేడుకల ప్రసార హక్కులను యూట్యూబ్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. దీనివల్ల రెడ్ కార్పెట్, తెరవెనుక విశేషాలు మరియు ప్రధాన వేడుక వంటివన్నీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినిమా అభిమానులు యూట్యూబ్‌లో ఉచితంగా వీక్షించే అవకాశం కలగనుంది. అత్యాధునిక సాంకేతికత కలిగిన వేదికపై సినిమా పండుగను ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడానికి ఈ మార్పు ఎంతో దోహదపడుతుందని అకాడమీ ప్రతినిధులు పేర్కొన్నారు.

# మూసీ ప్రక్షాళనే ముఖ్యం!

మొదటిపేజీ తరువాయి..



పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డు కోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరా బాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించా లని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపె ట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజ లే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అని వివరించారు.. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారిందని దానిని మార్చాల్సిందేనని అన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమంలో ముందున్నా

మొదటిపేజీ తరువాయి..



పది లక్షల రూపా యలకు పెంచామని.. డెస్క్ జర్నలిస్టులకు, సబ్ ఎడిటర్లకూ అక్రిడిటేషన్, బస్సు ప్రయాణ రాయితీలు కల్పించామని చెప్పుకొచ్చారు. అమరావతిలో భూమి మానిటైజేషన్ ప్రాజెక్ట్ అయినప్పటికీ.. ఓ పద్ధతి ప్రకారం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిర్ణయం తీసుకుంటాం. గతంలో కేవలం కమ్యూనిస్ట్ పార్టీలే తమ సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవడానికి సొంత పత్రికలను కలిగిఉండేవి. కానీ.. నేడు రాజకీయ నాయకులే స్వయంగా మీడియా సంస్థలను నడుపుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమైన ధోరణి. వృత్తిపరమైన మీడియా, రాజకీయ పార్టీల యాజమాన్యంలోని మీడియాల మధ్య స్పష్టమైన తేడా ఉండాలని నేను కోరుకుంటున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా తాను రాజకీయాల్లో ఉన్నానని ఈ సందర్భంగా స్మరించుకున్నారు చంద్రబాబు. కరెంటులేక పొలాలు ఎండిపోతున్నాయని తాను అసెంబ్లీని వాయిదావేసి మరీ క్షేత్రస్థాయికి వెళ్లిన రోజులు గుర్తున్నాయన్నారు. '90వ దశకం చివరలో నేను విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టాను. దేశం కోసం, రాష్ట్రం కోసం నేను విద్యుత్ తీసుకొచ్చినా.. దురదృష్టవశాత్తూ 2004లో అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ఎప్పుడూ కలిసే సాగాలి. నేడు సమాజంలో విలువలు పడిపోవడం, సిద్ధాంతాలు మారిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్‌టీ.రామారావును ఒకసారి 'మీరు కమ్యూనిజమా, సోషలిజమా లేక క్యాపిటలిజమా?' అని అడిగితే.. తానొక 'ఉత్తమ మానవతావాదిని' అని ఆయన సమాధానమిచ్చారు' అని ముఖ్యమంత్రి నాటి జ్ఞాపకాలను గురించి వివరించారు. హైదరాబాద్ అభివృద్ధి గురించి ఏపీ సీఎం మాట్లాడుతూ.. 'హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామంటే నాడు అందరూ నవ్వుకున్నారు. కానీ పాతికేళ్ల తర్వాత నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న గ్లోబల్ కాంపిటెన్సీ సెంటర్లలో 25 శాతం హైదరాబాద్‌కే వస్తున్నాయి. రాష్ట్ర విభజన కంటే కూడా 2019 నుంచి 2024 మధ్య జరిగిన విధ్వంసం వల్లే ఆంధ్రప్రదేశ్ ఎక్కువగా నష్టపోయింది. మళ్లీ మనం అశ్రద్ధ చేస్తే, సమస్యలు వస్తాయనే విషయం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా మూడు రాజధానులని మాట్లాడారు. కొంతవరకు మీడియా అంతా కూడా దీనిని ఖండించారు, అయినా పట్టించుకోలేదని చంద్రబాబు చెప్పారు.


# ట్రంప్ మరో రణభేరి!

- నెక్స్ట్ టార్గెట్ క్యూబాపై యుద్ధం హెచ్చరికలు జారీ చేసిన ట్రంప్
- ఇరాన్ బలహీనపడిందని వ్యాఖ్యలు
- అనుకున్న సమయానికన్నా ముందే యుద్ధం ముగింపు
- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో

**వాషింగ్టన్ :** ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ మరణించి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా సైనిక దాడులు ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని తుడిచిపెట్టాయని, దీంతో ఆ దేశంలో నాయకత్వం లేకుండా పోయిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అమెరికాలోని మయామిలో జరిగిన ఫ్యూచర్ ఇన్వెస్ట్‌మెంట్ ఇనిషియేటివ్ ప్రయారిటీ సమ్మిట్‌లో ప్రసంగిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా కార్య కలాపాల వల్ల ఇరాన్ బలహీనపడిందని ట్రంప్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఇరాన్ సైనిక సామర్థ్యాలను నిర్మూలించే దశలో అమెరికా దళాలు అంచనాలను మించి పనిచేశాయని ఆయన అన్నారు. 'ఇరాన్ నౌకాదళం అంతమైపోయింది. అదంతా అఖాతం అడుగున మునిగిపోయింది.. వారి వైమానిక దళం పూర్తిగా, సమూలంగా నాశనమైంది. వారి విమాన నిరోధక, సమాచార ప్రసార సామర్థ్యాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయి. అంతేకాదు, ఇరాన్ నాయకత్వం, సైనిక శక్తి కూడా నాశనమైంది. వారి నాయకులందరూ చనిపోయారు.. వారి సుప్రీం లీడర్ ఇక సర్వోన్నతుడు కాదు. ఆయన మ-రణించారని ట్రంప్ అన్నారు. ఇరాన్ ఆయుధ నిల్వలను తాము చిన్నాభిన్నం చేస్తున్నామని, ఎవరూ ఊహించని స్థాయిలో వారి క్షిపణి, డ్రోన్ కర్మాగారాలను ధ్వంసం చేస్తున్నామని ట్రంప్ తెలిపారు. వారి రక్షణ పారిశ్రామిక స్థావరాన్ని తుడిచిపెట్టేశామని ట్రంప్ చెప్పుకొచ్చారు.

**అనుకున్న సమయానికన్నా ముందే యుద్ధం ముగింపు**

ప్యారిస్ : ఇరాన్‌పై అనుకున్న సమయం కంటే ముందే దాడులను ముగిస్తామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. మరికొన్ని వారాల్లో ఇరాన్ యుద్ధం ముగుస్తుందని తెలిపారు. ఇరాన్‌పై భూతల దాడులు చేయాల్సిన అవసరం లేకుండానే తమ లక్ష్యాలను సాధిస్తామని అన్నారు. తమ దాడులు మరో రెండు, మూడు వారాల్లో పూర్తవుతాయని, అప్పటికి టెహ్రాన్ పూర్తిగా బలహీనపడుతుందని పేర్కొన్నారు.




'ఇరాన్‌పై భూతల దాడులు చేయాలని మేం అనుకోవడం లేదు. కానీ, అత్యవసరం పరిస్థితులు తలెత్తితే మాత్రం భూతల దాడులకు దిగక తప్పదు. అందుకే అమెరికా దళాలు ఇరాన్ చుట్టూ మోహరిస్తున్నాయి' అని రుబియో స్పష్టం చేశారు.

# తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

- గత పదేళ్లలో క్రీడలను పట్టించుకోని ప్రభుత్వం
- ఎల్బీ స్టేడియంలో ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రజాప్రతినిధుల స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు మంచి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. తమ కేబినెట్‌లోనూ మంచి క్రీడాకారులు ఉన్నారన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారికి క్రీడలు ఓ ఉపశమనం అని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణ ఒకప్పుడు క్రీడల రాజధానిగా ఉండేది. కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కనుమరుగైందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 'యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు యత్నిస్తున్నాం. ఫామ్ హౌస్‌లు, పబ్బులు వంటివాటికి యువత దూరంగా ఉండాలి. బీఆర్ఎస్ ఆలోచనలు ఫామ్‌హౌస్‌లు, పబ్బు పార్టీలు, విందులే' అని ప్రతిపక్ష పార్టీపై విమర్శలు గుప్పించారు రేవంత్. ఎల్బీ



స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడం సహా రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. 'స్పోర్ట్స్, కల్చరల్ మీట్-2026' పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలో మంత్రి కొండా సురేఖ మొదటి బహుమతి గెలుచుకోగా.. ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాగమయి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు.

# భద్రాచలంలో గవర్నర్ దంపతులు

- వైభవంగా శ్రీసీతారామ పట్టాభిషేకం
- వేడుకలో గవర్నర్ శుక్లా
- భద్రగిరి మార్ట్ ప్రారంభోత్సవం

**భద్రాచలం, నీలగిరివార్త :**

భద్రాచలంలో శ్రీసీతారామ చంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా సాగింది. గవర్నర్ శివ ప్రతాప్‌శుక్లా,ఆయన సతీమణి జానకి శుక్లా ఈ వేడుకకు హాజరై సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే వెంకట్రావు, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దానకిషోర్, దేవాదాయ శాఖ కమిష



నర్ హనుమంతరావు ఈ ఉత్సవాన్ని తిలకించారు. ఐటిడిఎ ఆధ్వర్యంలో భద్రాచలంలో - భద్రగిరి మార్ట్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు. మార్ట్‌లో విక్రయానికి ఉంచిన గిరిజన ఉత్పత్తుల గురించి గవర్నర్‌కు వివరించారు. గిరిజన ఉత్పత్తులను పరిశీలించి, పలు ఉత్పత్తులను గవర్నర్ దంపతులు కొనుగోలు చేశారు.

# చిన్నారులకు పౌష్టికాహారం తొలిముద్ద

**పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, నీలగివార్త :**

దేశంలో ప్రస్తుతం ఆహారభద్రత ఉంది కానీ, పౌష్టికాహారం అందట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశ మందిరంలో చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ పథకం కింద 'తొలిముద్ద' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెడీ టూ కుక్ ఫుడ్ ఉప్మా, కిచిడీ మిక్స్‌ను బ్రేక్‌ఫాస్ట్‌గా అందించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబసభ్యుల్లా భావిస్తోంది. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించే చర్యలు చేపట్టాం. సమతులాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని సీఎం అన్నారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రతఉంది.. కానీ పౌష్టికాహారం అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అంది



స్తోంది. అందుకే తాజాగా బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా ప్రారభించాము. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా.. అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లు సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పొంగులేటికి మైనింగ్ పొగ

మొదటిపేజీ తరువాయి..



అక్రమ మైనింగ్ జరుగుతోందని.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ నడుపుతున్న క్రషర్లకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. క్రషర్ నడపాలంటే 8 రకాల అనుమతులు కావాలని.. కానీ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండిపడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు జరగడం లేదని తెలిపారు. అనుమతులు లేని క్రషర్‌ను మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు మైనింగ్ శాఖ లేఖ రాసినా ఎలాంటి చర్యలు లేవని వ్యాఖ్యలు చేశారు. ఒక క్రషర్ కంపెనీ వల్ల కాలుష్యం పెరుగుతోందని ట్వీట్ పెట్టానని.. ఈ ట్వీట్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారని సభలో హరీశ్ తెలిపారు. 'విచారణ జరిపిస్తారని అన్నారు మంచిదే. పొంగులేటి మంత్రిగా ఉన్నప్పుడు విచారణ జరపడం పద్ధతి కాదు. మంత్రి పదవికి పొంగులేటి రాజీనామా చేసిన తర్వాత విచారణ జరిపించాలి' అని హరీష్ రావు డిమాండ్ చేశారు. 'నాకు పొంగులేటి మంచి మిత్రుడు. ఆయన, నేను కలిసి పనిచేశాం. నాకు వ్యక్తిగత ఉద్దేశాలు లేవు. గతంలో మేం తప్పులు చేశాం కాబట్టి మీరు తప్పులు చేస్తామనడం మంచిది కాదు. ఓబుళాపురం మైన్స్‌పై కూడా సభలో చర్చ జరిగింది. ఓబుళాపురం మైన్స్ విషయంలో హౌస్ కమిటీ వేశారు. ఆరోపణలు చేసిన నాగం జనార్ధన్ రెడ్డిని హౌస్ కమిటీకి హెడ్‌గా పెట్టారు. తప్పు చేయకపోతే హౌస్ కమిటీ వేయండి. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి' అంటూ హరీశ్ రావు పట్టుబట్టారు.

# సర్కారు చేతిలోకి హైదరాబాద్ మెట్రో

**అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదం**

**హైదరాబాద్, నీలగిరివార్త :**

హైదరాబాద్ మహానగర రవాణా వ్యవస్థలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇప్పటివరకు ప్రైవేట్ భాగస్వామ్యంతో నడు-స్తున్న మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో మెట్రో రైలు ఇకపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆస్తిగా మారిపోనుంది. నగరవాసుల చిరకాల వాంఛ అయిన మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సాహసోపేతమైన అడుగు వేసింది. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31



నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో మెట్రో నెట్వర్క్‌ను భారీగా విస్తరించాలని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ప్రణాళికలను సిద్ధం చేసింది. అయితే ప్రస్తుతం ఫేజ్-1 ప్రైవేట్ నిర్వహణలో ఉండటం వల్ల, కొత్తగా చేపట్టబోయే ఫేజ్-2 పనులకు అనేక సాంకేతిక, చట్టపరమైన అడ్డంకులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన కొన్ని నిబంధనలను పరిష్కరించాలన్నా, మెట్రో విస్తరణ వేగంగా జరగాలన్నా మొత్తం నెట్వర్క్ ప్రభుత్వ ఆధీనంలో ఉండటం అత్యవసరమని ముఖ్యమంత్రి వివరించారు. అందుకే ఎల్అండ్‌టీ నుండి మెట్రో ఫేజ్-1ను 'హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ్' ద్వారా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుందని వివరించారు.

# రేవంత్‌రెడ్డికి గాడిదలు, తొండలే దోస్తులు!

మొదటిపేజీ తరువాయి..




అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు గుడ్లు గుర్తుకు వస్తాయి. గాడిద గుడ్లు అంటారు. ఎన్నికలు అయిపోయాక తొండలు గుర్తుకు వస్తాయి. తొక్కుడు గుర్తుకు వస్తుందన్నారు. కాళేశ్వరం గురించి ప్రస్తావిస్తూ.. ఆ ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.. కాళేశ్వరం కూలిపోవడానికి అప్పుడున్న బీఆర్ఎస్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లు కలిసే రాజకీయం చేస్తారని ఆరోపించారు. 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకి ముఖ్యమంత్రి.. ఉత్తరాది రాష్ట్రాల నాయకుడు కాదు. ముందు మీరు ప్రకటించిన మొదలు ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి. కేంద్రం ఏమిస్తున్నదో తెలంగాణ ప్రజానీకానికి తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఖజానా పరిస్థితి బాగాలేదు.' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడతారనే ప్రచారంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ..'తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ స్థాపించే హక్కు కలిగి ఉంటారు. అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించింది. కవిత కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనను స్వాగతిస్తున్నాం' అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యయుతంగా ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు.. ప్రజలకు ఉపయోగ పడితే ఆ ఆ పార్టీలను వారు స్వాగతిస్తారన్నారు.

# అయోధ్య యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం

**అగ్నికి ఆహుతయిన పందిళ్లు**

**అయోధ్య, నీలగిరివార్త :**

అయోధ్యలోని యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజ్‌ఘాట్‌లో బిటి బాబా ఆశ్రమం సమీపంలో ఉన్న మహా లక్ష్మి నారాయణ యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. పెద్ద పెద్ద పందిళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. 10 అగ్నిమాపక వాహనాలు రెండు గంటల్లోనే మంటలను అదుపులోకి తెచ్చాయి. అగ్నిప్రమాదంలో ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని ఉత్తర ప్రదేశ్ రవాణా శాఖ మంత్రి దయాశంకర్ సింగ్ అన్నారు. మార్చి 20 నుంచి మార్చి 28 వరకు యజ్ఞం జరిగిందని.. తొమ్మిది రోజుల పాటు జరిగిన మహాయజ్ఞం ముగిశాక ఈ అగ్నిప్రమాదం జరిగిందని వెల్లడించారు. యజ్ఞశాల ఖాళీగా ఉన్న సమయంలో ఈ ఘటన జరిగిందని.. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. కానీ లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు



చెప్పారు. దాదాపు ఎకరం విస్తీర్ణంలో ఉన్న యజ్ఞశాల నిమిషాల వ్యవధిలోనే బూడిదైపోయింది. ఈ భారీ అగ్నిప్రమాదం రామ మందిరానికి కేవలం 800 మీటర్ల దూరంలో జరిగింది. శనివారం ఉదయం సుమారు 11:30 గంటలకు పూర్ణాహుతితో యజ్ఞం ముగియగానే.. భక్తులు ఇళ్లకు వెళ్లిపోయారు. మధ్యాహ్నం తర్వాత ఈ ప్రమాదం జరిగింది. అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణం ఇంకా స్పష్టంగా తెలియరాలేదని, దర్యాప్తు చేసేందుకు ఒక సాంకేతిక బృందాన్ని పంపుతామని మంత్రి తెలిపారు. యంత్రాంగం ఈ విషయంపై దర్యాప్తు చేస్తోందని, అసలు కారణం త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉందన్నారు.

# దేశంలో మరో కొత్త ఎయిర్‌పోర్టు

మొదటిపేజీ తరువాయి..

ఆందోళనకు గురయ్యా రు. ఆయన రాకపోగా.. నన్నుకూడా రావొద్దని చెప్పా రు. 'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. ఐ నోయిడా-ఢిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ రైల్వేను నోయిడా నుంచి కాకుండా ఢిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం అన్నారు. ఇకపోతే పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని మోదీ అన్నారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందన్నారు. ఈ సంఘర్షణ కారణంగా.. ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందన్నారు. ప్రతి దేశం ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. దీనినుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# పోలీస్ శాఖపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

మొదటిపేజీ తరుఎయి..

తగ్గిందని నిలదీశారు. మా ప్రశ్నలకు మంత్రి నుంచి ఎలాంటి అస్యూరెన్స్ లేదని మండిపడ్డారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు , కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని హరీశ్‌రావు అన్నారు. పోలీసుల టీఏలు, డీఏలు, సరెండర్ లీవులు విడుదల చేయనందుకు నిరసనగా, పోలీసుల ఆరోగ్య భద్రతా పథకంపై భరోసా ఇవ్వనందుకు నిరసనగా, పోలీసు శాఖలో ఉన్న 17వేల ఖాళీల భర్తీపై సమాధానం చెప్పనందుకు నిరసనగా, పోలీసులకు కొత్త వాహనాల విషయంలో సమాధానం చెప్పనందుకు నిరసనగా, బీసీల ఆత్మగౌరవ విషయంలో స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా, బీసీ సబ్ ఎ÷-లాన్ నిదుల కేటాయింపుపై వైఖరి చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్ చెప్పనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు.

# గోదావరిలోకి దూకిన తల్లీబిడ్డలు

**కాపాడిన మత్స్యకారులు**

భద్రాచలం, నీలగిరివార్త :

భద్రాచలం గోదావరి వంతెన పై శనివారం మధ్యాహ్నం తీవ్ర కలకలం రేగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఓ మహిళ తన చిన్నారితో సహా వంతెనపై నుంచి నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.స్థానికుల కథనం ప్రకారం పాల్వంచకు చెందిన ఆ మహిళ శనివారం మధ్యాహ్నం తన బిడ్డతో కలిసి భద్రాచలం గోదావరి వంతెన వద్దకు చేరుకుని చిన్నారితో సహా నదిలోకి దూకింది. గమనించిన ప్రయాణికులు, స్థానికులు ఒక్కసారిగా కేకలు వేయడంతో స్థానికంగా ఉన్న మత్స్యకారులు వారిని వెంటనే కాపాడారు. క్షేమంగా తల్లీబిడ్డను బయటకు తీసుకువచ్చి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం వారిద్దరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# కామారెడ్డి మున్సిపల్ బడ్జెట్ రూ.70.86 కోట్లు

### ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

కామారెడ్డి మున్సిపల్ బడ్జెట్ సమావేశం శనివారం మున్సిపల్ ఛైర్?పర్సన్ ఇప్ప ఉమారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బడ్జెట్ ఆమోదానికి ముందు స్థానిక సమస్యలపై కౌన్సిలర్లు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. వార్డు ఆఫీసర్ల నుంచి మొదలుకుని కమిషనర్ వరకు అధికారులపై ఫైర్ అయ్యారు. సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలమవుతున్నారని కౌన్సిలర్లు ఆరోపించారు. కౌన్సిలర్లు ఫోన్ చేస్తే అధికారుల నుంచి స్పందన కరువైందన్నారు. ఇలా అయితే వార్డుల్లో ప్రజలకు సమాధానం ఏం చెప్తామని నిలదీశారు. టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, కమిషనర్ రాజేందర్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తన ఫోన్?కు కూడా కమిషనర్ స్పందించడం కావడం లేదని ఛైర్ పర్సన్ ఉమారాణి ఆరోపించారు. దాంతో టీపీవోను, కమిషనర్?ను సరెండర్ చేయాలని కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు వివిధ సమస్యలపై వాడీవేడిగా చర్చించారు. ఆ తర్వాత బడ్జెట్?ను అధికారులు చదివి వినిపించగా కౌన్సిల్ సభ్యులు చేతులెత్తి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అయితే ప్రతి ఏడాది బడ్జెట్ సమావేశాలు ఫంక్షన్ హాల్?లో నిర్వహిస్తూ.. ఈ ఏడాది మున్సిపల్ కౌన్సిల్ హాల్?లో నిర్వహించడంపై పలువురు కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ బడ్జెట్ రూ.70.86 కోట్లుప్రస్తుత 2026–27కుగాను.. వార్షిక బడ్జెట్?ను అధికారులు రూపొందించారు. వివిధ మార్గాల ద్వారా ఆదాయాన్ని రూ.70,86,77,000లుగా చూపించారు. అదేవిధంగా ఖర్చులు సైతం రూ.70,85,43,000గా తేల్చారు. గత సంవత్సర బడ్జెట్ అంచనా రూ.46,86,76000 ఉండగా ఖర్చు రూ.46,78,73,000 ఉంది. ఈ ఏడాది ఆదాయం మార్గాలను గణనీయంగా పెంచారు. పన్నుల ద్వారా రూ.20,74,28,000గా చూపించారు. పన్నేతర ద్వారా రూ.12,20,72,000 డిపాజిట్లు, అడ్వాన్స్, లోన్ల ద్వారా రూ.4.20 కోట్లు, క్యాపిటల్ ప్రాజెక్టు ఫండ్స్ (గ్రాంట్లు, స్కీములు) ద్వారా రూ.33 కోట్ల 71 లక్షల 77 వేల ఆదాయం వస్తున్నట్టుగా బడ్జెట్లో పేర్కొన్నారు.
అలాగే వ్యయం వివరాలలో మున్సిపల్ జనరల్ ఫండ్ కింద వేతనాలు, శానిటేషన్




నిర్వహణ, విద్యుత్ ఛార్జీలు, 10 శాతం హరితహారం కోసం రూ.22,45,50,000 ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఇతర నిర్వహణ వ్యయం కింద ఇంజినీరింగ్, సాధారణ పరిపాలన విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం రూ.6.56 కోట్లుగా అంచనా వేశారు. సాధారణ వ్యయం కింద పెట్టుబడి వ్యయం 1/3 వ వంతు బడ్జెట్ వెనుకబడిన, మురికి వాడలు, విలీన గ్రామాలు, మౌలిక వసతుల ఖర్చులకు, ప్రజసౌకర్యాల కోసం, వార్డుల వారీగా పనుల వ్యయం మొత్తాన్ని రూ.3 కోట్ల 92 లక్షల 16 వేలుగా నిర్ధారించారు. వీటి ఖర్చు కలిపి రూ.32,93,66,000 మొత్తాన్ని మున్సిపల్ జనరల్ ఫండ్స్ నుంచి ఖర్చు చేయనున్నారు. ఇక డిపాజిట్లు, అడ్వాన్సు, లోన్స్ కోసం రూ.4.20 కోట్లు, క్యాపిటల్ ప్రాజెక్టు ఫండ్స్ (గ్రాంట్లు, స్కీములు) వ్యయాన్ని రూ.33,71,77,000 వేలుగా చూపించారు. మొత్తం రూ.70,86,77,000 ఆదాయంలో రూ.70,85,43,000 ఉంటుందని బడ్జెట్?లో ప్రతిపాదించారు. ఈ బడ్జెట్?కు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్?పర్సన్? కాసర్ల గోదావరి, జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్, కామారెడ్డి ఆర్డీవో ఎన్?వై గిరి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## విద్య, వైద్య రంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

- గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుతున్నాం
- నిరుపేదలకు నాణ్యమైన వైద్యం కోసం మరిన్ని నిధులు సమకూర్చుతాం
- ప్రజా ప్రభుత్వంలో పేదల వైద్యానికి నిరుదుల కొరత లేకుండా చూస్తున్నాం
- అందుకు సంబంధించిన 27 నెలల కాలంలో జరిగిన లావాదేవీలను శాసనసభలో వివరించిన సీఎం

**నీలగిరి వార్త**

:

ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే, నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి, అవసరమైతే మరిన్ని నిధులను సమకూర్చుతామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పేదల వైద్యానికి ఎక్కడా నిధుల కొరత లేకుండా ఇప్పటివరకు అత్యధికంగా నిధులు వెచ్చించినట్టు వివరించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం గడిచిన 27 నెలల కాలంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ఓసీ రూపంలో అందించిన ఆర్థిక సహాయానికి సంబంధించిన గణాంకాలను శాసనసభ ముందు వివరించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని అనేక అంశాలను తెలిపారు.



## గద్దర్ సతీమణిని పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి.. మంత్రి పొన్నం..

**నీలగిరి వార్త**

నిమ్స్‌లో చికిత్స పొందుతున్న దివంగత ప్రజా గాయకుడు గద్దర్ సతీమణి విమలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పరామర్శించారు. దివంగత ప్రజా గాయకుడు గద్దర్ సతీమణి విమల గాల్ బ్లాడర్ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. మూడు రోజుల క్రితం ఆసుపత్రిలో చేరిన ఆమెకు శస్త్రచికిత్స నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిమ్స్‌ను సందర్శించి విమలని పరామర్శించారు.

## రాయపర్తిలో భారీ గంజాయి పట్టివేత.

### చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ రాజేందర్ బృందం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఒడిశా మలకనగిరి నుంచి వరంగల్‌కు అక్రమ రవాణా.. పకడ్బందీగా అడ్డుకున్న పోలీసులు.వాహన తనిఖీల్లో పట్టుబడిన పది లక్షల రూపాయల విలువైన 20 కిలోల గంజాయి.గంజాయి తరలిస్తున్న ాణ 30 + 8786 కారుతో పాటు మూడు చరవాణులు సీజ్.రాయపర్తి ఎహ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో నిందితులను వలపన్ని పట్టుకున్న ఎస్ఐ రాజేందర్.అంతర్రాష్ట్ర స్మగ్లర్లు బిక్రమ్, గౌతమ్, బ్రిప్రోజిత్‌ల అరెస్ట్..





## వరంగల్ పోలీస్ రేంజ్ కార్యాలయ నూతన భవనంను ప్రారంభించిన సీపీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ పోలీస్ రేంజ్ పరిపాలన కార్యాలయ భవనాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్లో ఏర్పాటు చేసిన నూతన వరంగల్ పోలీస్ రెంజ్ కార్యాలయంలో వరంగల్ రెంజ్ పోలీస్ అధికారులకు సంబందించిన శాఖ పరమైన పరిపాలన కార్యకలాపాలు ఈ భవనం నుండి కొనసాగనున్నాయి.ఈ నూతన కార్యాలయంను ప్రారంభించిన సీపీ కార్యాలయంలో సదుపాయాలను పరిశీలించారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారుల శాఖపరమైన సమస్యలపై రెంజ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, పరిపాలన పనితీరులో పారదర్శకంగా, బాధ్యతాయుతమైన పని తీరు ఉండాలని ఖవరంగల్ సీపీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీసీపీలు దార కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, రేంజ్ కార్యాలయం సూపరింటెండెంట్ యుగేందర్, ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహా రావు, సురేంద్రతో పాటు ఆర్. ఐలు, ఇన్స్ పెక్టర్లు ఇతర రెంజ్ కార్యాలయ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పశువుల డాక్టర్ నిర్లక్ష్యం వల్ల నిండు సూడి గేదే మృతి.

### రాజేశ్వరపురం వెటర్నరీ ఆసుపత్రిలో జరిగిన ఘటన.

### రెండు లక్షల గేదె మృతి చెందటంతో లబోదిబో అనుకున్న ఓ నిరుపేద.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఓ నిరుపేద రెండు లక్షలు పెట్టి రెండు నెలల క్రితం ఓ పాడి గేదెను కొనుగోలు చేశాడు. చూడితో ఉన్న గేదె గడ్డి మేయకపోవడంతో రాజేశ్వరపురం పశు వైద్యశాలకు తీసుకువచ్చాడు. డాక్టర్ అందుబాటులో లేకపోవడం, ఫోన్ చేసినా వేరే కార్యక్రమంలో ఉన్నా' అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఆస్పత్రి వద్దే ఉండిపోయాడు. అనంతరం ఎన్నిసార్లు ఫోన్ చేసినా వైద్యుడు స్పందించలేదు. తన కింద స్థాయి సిబ్బంది చెందిన వైద్యుడిని పంపించారు. అతనికి వచ్చి రాని వైద్యంతో గేదె మృతి చెందింది. దీంతో రైతు కన్నీరు మున్నీరయ్యాడు. సకాలంలో వైద్యం అందితే తన గేదె చనిపోయి ఉండేది కాదని, గేదె మృతితో ఉపాధి కోలోపయానని విలపించాడు...

## దళిత హక్కుల పోరాట సమితి 2వ రాష్ట్ర మహాసభలకు వాల్ పోస్టర్ ఆవిష్కరణ.

### ఏప్రిల్ 17న భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి.

### షేక్ బాష్ మియా, సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శనివారం వరంగల్‌లోని సీపీఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి 2వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 17, 18 తేదీలలో అబ్బూస్ ఫంక్షన్ హాల్‌లో జరగనున్న దళిత హక్కుల పోరాట సమితి 2వ రాష్ట్ర మహాసభలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 500 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.అలాగే ఏప్రిల్ 17న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దండు లక్ష్మణ్ (సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి),సంఘీ ఎలేందర్ (దళిత హక్కుల పోరాట సమితిజిల్లా కార్యదర్శి),జన్ను రవి (జిల్లా అధ్యక్షులు),గుండె బద్రి (సీనియర్ నాయకుడు), ఆరే రాజు,మస్కా సుదీర్,తాళ్లపల్లి జాన్ పాల్, రాచర్ల రాజేందర్, జన్ను హరిబాబు, మంద నవీన్, బాణాల మహేశ్, రాజేష్, శ్వేత ,శైలజ తదితరులు పాల్గొన్నారు.




## ఏప్రిల్ 1 నుండి చికెన్ సెంటర్లు బందుకు పిలుపు నిచ్చిన.

### ఉమ్మడి జిల్లా తెలంగాణ బాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ బాద్యులు ఒక ప్రవేట్ హోటల్ ఉర్సు గుట్ట దగ్గర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ బ్రాయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ బంద్ పిలుపుకు కు మద్దతుగా వచ్చే నెల ఏప్రిల్ ఒకటో తేదీ నుండి నిరవధిక బందుకు పిలుపునిస్తుంది ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రయిలర్ ట్రేడర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గోపాల్ రెడ్డి,అధ్యక్షులు సముద్రలా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సిందాం విరప్రసాద్ కార్యదర్శి నల్లెల శ్రీనివాస్, ఎండీ.ముఫీద్, ఎంబీ.సమిద్దీన్, బి.నవీన్ రెడ్డి, మామిడి రాజు ప్రచార కార్యదర్శి మాచర్ల రవీందర్ కమిటీ సభ్యులు అసోసియేషన్ ట్రేడర్స్ అందరూ పాల్గొన్నారు




## శివాలయం భూములను రక్షించండి.

### వరంగల్ తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన.

### బిజెపి,ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ నాయకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని14వ డివిజన్ ఏనుమాములలో కబ్జాకు గురైన శివాలయం స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ వరంగల్ తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన బిజెపి ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ నాయకులు.



## ఫ్లెక్సీలతో ఆశావహుల హల్చల్ పండుగ శుభాకాంక్షల పేరుతో రాజకీయనాయకుల కోలాహలం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

పాత కొండాపూర్ కార్పొరేషన్ డివిజన్ లో డివిజన్ల విభజనతో డివిజన్లు పెరిగి ఒక్కసారిగా ఆశావహుల్లో నూతన ఉత్సాహం మొదలైంది. వివిధ పార్టీలలో పోటీదారులు ఎక్కువయ్యారు. వారి ఆశలు చిగురించి రోడ్లపై పోటాపోటీగా అధికంగా ఫ్లెక్సీలు వేస్తూ అందరి దృష్టి తమ పై పడేలా ప్రతీ పండగలకీ భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలకు ముఖ్యంగా వాహనంనడిపే వారి చూపు వాటిపై పడడంతో ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఐటీ కారిడార్ లో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకి గురి అవుతున్నారు. ఏదేమైనా జి హెచ్ ఎం సి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆశావహుల హడావిడి తారాస్థాయి కి చేరింది. ఇప్పటికే కొందరు రాజకీయ సమీకరణలు సైతం చేస్తూ గెలుపు కోసం వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. జి హెచ్ ఎం సి సిబ్బంది ఫ్లెక్సీల వల్ల ప్రజలకి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు .





## కూకట్ పల్లి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వి. అరవింద్ కి సన్మానం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మృదుస్వభావి, స్నేహశీలి వెంట్రప్రగడ అరవింద్ కూకట్ పల్లి బార్ అసోసియేషన్ ఎలక్షన్ లో అతి చిన్న వయసులో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గెలుపొందడం తో శనివారం రోజు వారి ఆఫీస్ లో కలిసి అభినందనలు తెలుపుతూ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి,సుభాష్ చంద్రబోస్ అడ్వకేట్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చలపతిరావు, ముకుంద్ దాస్ సోనీ, ఏ.నరేష్ అడ్వకేట్, అడ్వకేట్ రమేష్ బాబు, అడ్వకేట్ తౌట్ రెడ్డి అరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వీర్లపల్లిలో విద్యుత్ కష్టాలకు మోక్షం!

**నీలగిరి వార్త ప్రతినిధి**

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో వెలుగుల బాటలో స్వగ్రామంగ్రామంలో నెలకొన్న లో-వోల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తూ, ఎమ్మెల్యే తీసుకున్న చర్యలతో గ్రామస్తుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.?ముఖ్యమైన అభివృద్ధి పనులు:?కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు: గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపరచడానికి 3 కొత్త 100 ఖఎ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు.?ప్రత్యేక విద్యుత్ లైన్: జంక్షన్ నుండి నేరుగా గ్రామానికి 40 స్తంభాలతో ప్రత్యేక లైన్ నిర్మాణం.?మౌలిక సదుపాయాల ఆధునీకరణ: పాత స్తంభాల తొలగింపు, వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు.?ప్రయోజనాలు:?"ఈ మార్పుల వల్ల గ్రామంలో 24 గంటల పాటు నిరంతరాయంగా, ఎలాంటి వోల్టేజ్ సమస్యలు లేకుండా విద్యుత్ అందుబాటులో ఉంటుంది." - గ్రామస్తుల సంతోషం.?కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:?చంద్రశేఖర్ గౌడ్, నవాజ్ రెడ్డి, చిందం నరసింహులు, ప్రభాకర్ రెడ్డి, చాకలి నరసింహ, ఎండి హైమాద్, దుబ్బ లక్ష్మయ్య, చాకలి శ్రీశైలం, కల్వకోలు రాఘవేంద్ర, చాకలి శ్రీనివాస్, పాలకొండ శ్రవణ్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



## మైతాప్ ఖాన్ గూడ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన

### గ్రామ సర్పంచ్ తెలుగు దుర్గయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట మండలం**

మండల పరిధిలోని మై తాప్ గూడ గ్రామంలో లో ఎన్ఆర్ఈజీఎస్ 5 లక్షల నిధులతో 150 మీటర్ల సిసి రోడ్డును వేయించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ తెలిపారు ఈడికి గోపాల్ ఇంటి నుండి మెయిన్ రోడ్ వరకు వేయడం జరుగుతుందని అన్నారు ఎన్ ఆర్ ఈజీఎస్ 10 లక్షల డ్వాక్రా మహిళా భవనం నిర్మించడం జరుగుతుందని అదేవిధంగా ఎంపీ 5 లక్షల నిధులతో సిసి రోడ్డును నిర్మించడం జరుగుతుందని అన్నారు. సీనియర్ నాయకులు రంగారెడ్డి సలహా మేరకు గ్రామంలో అండర్ డ్రైనేజీ ని కూడా చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు గ్రామంలో వివిధ సంక్షేమ పథకాలను తీసుకువచ్చే విధంగా కష్టపడి పని చేస్తామని గ్రామ ఉపసర్పంచ్ రాశేఖర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శోభారాణి, వార్డు మెంబర్లు, ఆసిఫ్, మీర్జా, మాల మహేందర్, మంగ సుమలత, బీర్ బాల్, టి అర్చన, డి ఆంజనేయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## వినాయకనగర్‌లో అంబరాన్నంటిన శ్రీరామనవమి సంబరాలు

### వినాయకనగర్‌లో అంబరాన్నంటిన శ్రీరామనవమి సంబరాలు

### శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**మల్కాజిగిరి, నీలగిరి వార్త**

ల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వినాయకనగర్‌లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తుల జయజయధ్వానాల మధ్య ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా పండితులచే వేదమంత్రోచ్ఛారణల నడుమ సీతారాముల కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. భజనలు, శ్రీరామ నామస్మరణలతో వినాయక నగర్ ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ దివ్య కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణలో శ్రీరామ యువసేన సభ్యులు క్రమశిక్షణతో సేవలు అందిస్తూ, స్థానిక ప్రజల ప్రశంసలు అందుకున్నారు. వినాయక నగర్ వీధుల్లో జానకీరాముల నామస్మరణలు మారుమ్రోగుతూ భక్తి పరవశాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కళ్లెపు సంతోష్ గౌడ్, వల్లభ బిల్లు యాదవ్, గట్టు వినయ్ గౌడ్,



కళ్లెపు సాయి ప్రసాద్ గౌడ్, చిన్నోజు అనిల్ చారి, సుంకోజు తరుణ్ తేజ్, రాహుల్, ఓరుగంటి మహేష్, తాత మల్లేష్, మెడబోయిన సాయికుమార్ ముదిరాజ్, కర్పి శివకుమార్, రతన్ రాథోడ్, కేతావత్ సాయి చరణ్, బండిరాల సాయిరాం, అలీ శ్రీనాథ్, సైబు చెన్నయ్య, దయాల నందు, గణేష్ గౌడ్, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ కోసం ఫాగింగ్

### 18వ వార్డులో కౌన్సిలర్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

కౌన్సిలర్ జమాల్‌పూర్ సంతోషి చందులాల్ ఆధ్వర్యంలో 18వ వార్డులోని శ్రీనగర్ కాలనీ , భాగ్యనగర్ కాలనీ, సిమ్లానగర్ కాలనీలలో దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించబడింది.వారు మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేడు గింగుర్తి , కోటభాస్పల్లి సబ్‌స్టేషన్ పీడర్లో విద్యుత్ సరఫరా బంద్

**తాండూరు, మార్చి 28 నీలగిరి వార్త**

: తాండూరు మండలం జింగుర్తి , కోటభాస్పల్లి సబ్‌స్టేషన్ పీడర్లో ఆదివారం విద్యుత్ సరఫరా బంద్ చేయనున్నారు. 33 కేవీ కరంకోట్ ఫీడర్‌పై, అల్లాపూర్ నుండి మల్కాపూర్ వరకు నేషనల్ హైవేపై పోల్స్ షిఫ్టింగ్ మరియు లైన్ మెయింటెనెన్స్ పనులు నిర్వహిస్తున్నందున ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12: 00 గంటల వరకు విద్యుత్ సరఫరా బంద్ చేయనున్నట్లు ఎ ఇ రఘు , డిఈ భానుప్రసాద్ తెలిపారు. సబ్‌స్టేషన్ల పరిధిలోని ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించగలరని ఎ ఇ రఘు, డిఈ భానుప్రసాద్ కోరారు.



## పరీక్ష రాయాలంటే ఆటోలో వెళ్లాల్సిన దుస్థితి





### విద్యార్థులకు తప్పని తిప్పలు

### ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న వైనం

### పకనటలకే ప్రత్యేక బస్సు ఏర్పాటు

**మంత్రాలయం/పెద్దకడబూరు,మార్చి 28 నీలగిరి వార్త**

పెద్దకడబూరు మండల స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి వార్షిక పరీక్షలు రాసేందుకు ఆయా గ్రామాల నుంచి విద్యార్థిని,విద్యార్థులు ఆటోల్లోనే వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. దోడ్డేనేగేరి,పెసులబడ్డ ,మాత్రాకి,తారపురం, తదితర మార్గాల నుంచి ఆయా పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు పరీక్ష కేంద్రానికి వెళ్లడానికి సరైన సమయంలో ఆర్టీసీ బస్సులు లేక ప్రైవేటు వాహనాలు, ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఒక్కో ఆటోలో పదుల సంఖ్యలో ఎక్కి ఎండలోనే వెళుతున్నారు. పెద్దకడబూరు మండల కేంద్రానికి వచ్చి వెళ్లాలంటే ప్రతి రోజు దాదాపు 20 కి.మీ ఎండలోనే ఆటోలో ప్రయాణం చేయాలి పెద్దకడబూరు-దోడ్డేనగేరి పెద్దకడబూరు-తరాపురం మార్గంలో అదనపు బస్సులు లేకపోవడం వలన విద్యార్థి బస్సు సమయానికి తిరగకపోవడం తదితర కారణాలతో తల్లిదండ్రులు విద్యార్థులను రోజూ ఆటోలోనే పంపుతున్నారు. ఇక పరీక్ష వేళకు విద్యార్థులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని అధికారుల హామీలు ప్రకటనలుగానే మిగిలిపోతున్నాయి. బస్సులను సమయానికి నడపలేక పోతుండటంతోనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఎండలో రాకపోకలు సాగిస్తుండటంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా.. ఆచరణలో కనిపించడంలేదు. ఆయా గ్రామాల్లోని తల్లిదండ్రులు కలిసి ఓ ఆటోను బాడుగకు మాట్లాడుకొని విద్యార్థులను పరీక్ష కేంద్రం వద్ద వదిలి, మళ్లీ వారిని ఊరికే తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇలా రోజూ తమకు ఆర్థిక భారం పెరిగిపోతోందని, అయినా చిన్నారుల భవిష్యత్ కోసం భరిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఇక్కడ ఎలాంటి ఏర్పాట్లు లేక తాము. తమ పిల్లలు ఎన్నో ఇబ్బందులు పడుతూ పరీక్షలకు వెళుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యార్థిని విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# ఏప్రిల్ 1 నుండి రాష్ట్రవ్యాప్త చికెన్ షాపుల బంద్:

## కార్పొరేట్ దోపిడీపై వ్యాపారుల గర్జన

## మల్కాజిగిరి చికెన్ షాప్ అసోసియేషన్ సంచలన నిర్ణయం

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

"మార్జిన్ లేని వ్యాపారం మేము చేయలేము.. మా పొట్ట కొట్టకండి" అంటూ చికెన్ షాప్ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మల్కాజిగిరిలో ఏర్పాటు చేసిన చికెన్ షాప్ అసోసియేషన్ విలేకర్ల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

బడా కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యం వల్ల సామాన్య చికెన్ వ్యాపారుల బతుకులు తగ్గిన మార్జిన్: కోడి ధరలను కార్పొరేట్ శక్తులే నియంత్రిస్తూ, వ్యాపారులకు ఇచ్చే మార్జిన్‌ను భారీగా తగ్గించేశాయి.? ధరల నిర్ణయంలో చిన్న వ్యాపారులకు ప్రాధాన్యత లేకపోవడంతో, పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొందని వాపోయారు.తక్షణమే మార్జిన్ రేటును పెంచి, చిన్న వ్యాపారులను ఆదుకోకపోతే ఏప్రిల్ 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులన్నీ స్వచ్ఛందంగా మూసివేస్తామని అసోసియేషన్ ప్రతినిధులు హెచ్చరించారు.





# లింగంపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న గ్రామ ప్రజలు

## ఆలయ ధర్మకర్త సింగీతం మల్లయ్య వారి కుటుంబ సభ్యులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

లింగంపల్లి గ్రామంలో గత 12 సంవత్సరాలుగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్మిస్తున్న సింగీతం మల్లయ్య వారి కుటుంబ సభ్యులు ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని ఎంతో ఘనంగా ఘనంగా జరపడం సంతోషంగా ఉందని గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన డం చాలా ఆనందం వేస్తుందని అన్నారు ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భజనతో భక్తులు రాముని మందిరం దగ్గర ఉండడం చాలా గర్వకారంగా ఉందని అన్నారు అన్నదాత ప్రభు వడ్ల పరమేష్ మాట్లాడుతూ . సీతారాముల కళ్యాణం మహోత్సవంలో అంగరంగ వైభవం జరపడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. శ్రీరాముని ఆశీర్వాదాలు పొందారు రాముడు ఉన్నత విలువలను తెలుసుకొని నేలపై నిలిచిన గొప్ప వ్యక్తి శ్రీ శ్రీరాముడు తండ్రి మాటకు కట్టుబడి రాజాధికారాన్ని వదులుకొని 14 సంవత్సరాలు వనవాసం చేసి తిరిగి రాజ్యాధికారం చేపట్టిన గొప్ప వ్యక్తి శ్రీరాముడు అని అన్నారు అదేవిధంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భారతదేశంలో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ప్రతి హిందూ గర్వించదగ్గంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వడ్ల శోభా పరమేష్, ఉప సర్పంచ్ ప్రవీణ కుమార్, వార్డు మెంబర్లు, గౌతమి శంకర్ గౌడ్, తలారి పాండురంగం, బిజెపి మండల అధ్యక్షులు చంద్రకాంత్, పూజారులు చంద్రశేఖర్ శర్మ, రామకృష్ణ శర్మ, రాష్ట్ర కో కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి ,కురుమ సంఘం అధ్యక్షులు గ్యాంగడ . మల్లేశం, భరతమాత యూత్ అధ్యక్షులు గ్యాంగడ శ్రీశైలం, సోల్పేట మల్లేష్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిట్టిగిద్ద.కిష్టయ్య, కంతి ప్రభాకర్, కంతి శంకరయ్య, జూకన్నుల్లా కృష్ణారెడ్డి, చాకలి రమేష్, గౌండ్ల శ్రీకాంత్ గౌడ్, కంతి శివ శేఖర్, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# కే సారం గ్రామంలో దారుణం

## తాగిన మైకంలో నాగరాజా అనే వ్యక్తి సెల్ టవర్ పై ఉరి వేసుకొని ఆత్మహత్య

## తండ్రి ఆస్తి ఇస్తలేడని కొడుకు మనస్థాపానికి గురై తాగిన మైకంలో ఆత్మహత్య


ఈ చావుకు కారణం గ్రామంలో మద్యం అమ్మడం నిరంతరం ఉదయం నుండి

## సాయంత్రం వరకు మద్యం అమ్ముతున్న బెల్ట్ షాపులు

గ్రామంలో వెంటనే మద్యాన్ని అమ్మకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజల డిమాండ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

వికారాబాద్ డివిజన్ పరిధిలోని మోమిపేట్ మండలం కేసారం గ్రామంలో కావలి నాగరాజు తండ్రి యాదయ్య కుమారుడు ఈరోజు ఉదయం సెల్ టవర్ పైకి ఎక్కి హల్చల్ చేస్తున్నాడు అటి సమయంలో వీడియోలు తీశారు కారణం భార్య కాపురానికి రాకపోవడం తండ్రి పై నా పేరు పై భూమి పట్టా చేయాలని తల్లితండ్రులతో గొడవ పెట్టుకున్నాడు విరక్తి చెందిన నాగరాజు తాగిన మైకంలో టవర్ పైకెక్కి సూసైడ్ చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు ఎంతమంది చెప్పిన వినకుండా టవర్ మీద చాలా సేపు ఉండిపోయాడు అతడు టవర్ దిగే ప్రయత్నం చేశాడు కానీ సాధ్యం గాక అక్కడ్నే ఉరేసుకొని తమరుపైనే చనిపోయాడు ఇట్టి విషయంపై పోలీసుల విచారణ జరుపుతున్నారు గ్రామంలో విచ్చలవిడిగా అక్రమమాద్యం దొరకడం వల్ల ఎప్పుడంటే అప్పుడు తాగి యువకులు ఈ విధంగానే చెడిపోతున్నారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇలాంటి చర్యలకు పాల్గొనకుండా చూడాలని కేసారం గ్రామ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మోమిన్ పేట ఎస్ఐ విచారణ జరుపుతున్నారు



# ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దే దిశగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలి





## వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.


**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఐదు రోజులపాటు మాడుగుల్ చిట్టంపల్లి డిపిఆర్సి భవనంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది శనివారం ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ సర్పంచ్ లను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అతి కీలకమైనదన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన విధంగా గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి చెందినట్లని అన్న విషయాన్ని మనం గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమ పథకాలు ప్రజలకు చేరవేసే బాధ్యత ప్రజాప్రతినిధులదేనని కలెక్టర్ అన్నారు.పంచాయతీరాజ్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ గ్రామపంచాయతీల ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. ఇంటి పన్నులు, వ్యాపార దుకాణాల పన్నులతో పాటు ఇతర ఆదాయ వనరులను సమకూర్చుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచులకు సూచించారు. గ్రామపంచాయతీ ఆర్థిక వనరులను పెంపొందించుకున్నట్లయితే సీసీ రోడ్లు, పారిశుద్ధ్య పనులు, నీటి సమస్య లేకుండా చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు.వివి జి రాంజీ (జాతీయ ఉపాధి హామీ) ద్వారా అంగన్వాడి, గ్రామపంచాయతీ లలో ఉన్న సమస్యలు కూడా పరిష్కరించుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఎక్కడైనా నీటి సమస్య ఉంటే మోటార్లను మంజూరు చేసి నీటి సమస్య రాకుండా చూస్తామని అదేవిధంగా మిషన్ భగీరథ పనుల నిమిత్తం రవాణా సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో సామాజిక కార్యక్రమాలపై ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు.బాల్య వివాహాలు, సామాజిక రుగ్మతలు, రోడ్ల ప్రమాదాలు వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ప్రజా ప్రతినిధులు పాఠశాలలు, అంగన్వాడీల నిర్వహణను బాధ్యతగా తీసుకొని పాఠశాలల్లో డ్రాప్ అవుట్ ను తగ్గించే విధంగా చూడాలని, అంగన్వాడీలో సామ్ మామ్ పిల్లలను గుర్తించి పోషక ఆహారం అందే విధంగా తరచుగా పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ సర్పంచులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి అమలు కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన తప్పనిసరిగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలలో భాగంగా రైతుబంధు, రైతు బీమా, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ తదితర అంశాలను చర్చించి అందరి సహకారం తీసుకొని ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ సమావేశాలు నిర్వహించే క్రమంలో లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులు తదితర అంశాలపై చర్చించి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్పంచులకు శిక్షణ ధృవీకరణ పత్రం అందించడం జరిగింది. శిక్షణ ముగింపు కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధీర్, డిపిఓ జయసుధ, శిక్షణ కార్యక్రమ మాస్టర్ ట్రైనీలు (ఎంపీడీవోలు) వినయ్ కుమార్, రాములు నవాబుపేట్ మండల సర్పంచుల అధ్యక్షులు మాలీష్ బలవంత్ రెడ్డి, ఎల్లకొండ సర్పంచ్ కొండల్ యాదవ్, నవాబుపేట్ సర్పంచ్ గాజుల గూడెం నరసింహారెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ చంద్రశేఖర్, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలం దృష్టిలో పెట్టుకొని షాద్నగర్ మున్సిపాలిటీ మిషన్ భగీరథ నీళ్లన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్.

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**






రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలో కమ్మదానం గ్రామంలో గల మిషన్ భగీరథ సంపును షాద్ నగర్ మున్సిపాలిటీ అధికారులతో కలిసి వేసవికాలం దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లను ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ డి ఈ సందీప్ కోరిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెంటయ్య, మున్సిపల్ ఏ ఇ సాయి కుమార్,ఇలియస్ తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించిన

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శనివారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు.అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల హాజరు శాతం అదేవిధంగా మెడికల్ సిబ్బంది గురించి ఆరా తీసి అక్కడ ఉన్న మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సదుపాయంతో పాటు మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, చీఫ్ సూపరింటెండెంట్ రాజు, సిట్టింగ్ స్క్వాడ్ సుశీల్ కుమార్ తదితరులు ఉన్నారు.




# భీమ్ దీక్ష అనగా జ్ఞన బోధన

## 14వ రోజు పూలమాలలు వేయడం జరిగింది

## దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు బేగరీ గాలయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నేడు నవాబుపేట మండలం లో నిర్వహించిన 14 వ రోజు భీమ్ దీక్ష లో దళితుల మోర్చా జిల్లా అధ్యక్షులు బేగరీ గాలయ్య మాట్లాడుతూ భీమ్ దీక్ష అంటే జ్ఞన బోధన అని అన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ నడవాలని ఆయన అన్నారు.
సమాన హక్కులు విద్య స్వాభిమాన్యం అనే మూడు ముఖ్య అంశాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. దళిత సమాజ హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్టు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ యువతకు ఈ దీక్షలు కొత్త చైతన్యాన్నితీసుకువస్తాయని అన్నారు. దీక్షల సందర్భంగా డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజలకు వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన సేవలను స్మరించుకున్నారు. స్వేచ, సోదరభావం అనే రాజ్యాంగ మూల విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఆనందం, దళిత అవార్డు గ్రహీత శివరాజ్, కోశాధికారి నింగి జాన్, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సుధాకర్ విద్యార్థి అక్షర, కల్పన, మాజీ ఉప సర్పంచ్ శ్యామ్, పద్మారావు, గణపురం శ్రీనివాస్, వార్డు మెంబర్ బద్రి, విలేకరులు మహేందర్, లక్ష్మణ్, పాండురంగం, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

## హుజూర్ నగర్ నియోజకవర్గం కార్యకర్తలకు పిలుపు

## తెలుగుదేశం నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్ మార్చి 29**

ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు అయిన సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం, పార్టీ జెండాలను ఆవిష్కరించడం కేక్ కటింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ నియోజకవర్గ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హుజూర్ నగర్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీతో పాటు కోదాడ రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహానికి, టౌన్ హాల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించడం,భారీ కేకు కటింగ్ కార్యక్రమంతో పాటు అన్నదాన కార్యక్రమం ఉన్నందున నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ అభిమానులు, సానుభూతిపరులు,నందమూరి నారా వంశ వీరాభిమానులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్,టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి,సీనియర్ నాయకులు తమ్మిశెట్టి రాములు,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ,హుజూర్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు కష్టాల కనక రత్నం,తెలుగు యువత పట్టణ పార్టీ అధ్యక్షుడు నందిగామ నగేష్,టి ఎన్ టి యు సి నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్,సీనియర్ నాయకులు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఐ ఎన్ టి యు సి 327 ఆధ్వర్యంలో చైర్పర్సన్ కు సన్మానం

## ముని్సపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన జిల్లా సెక్రెటరీ మొహమ్మద్ నిరంజన్ అలీ

**దేవరకొండ నీలగిరి వార్త**

ఐ ఎన్ టి యు సి 327 జిల్లా సెక్రెటరీ ఎండి నిరంజన్ అలీ ఆధ్వర్యంలో దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లను శనివారం యూనియన్ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రెటరీ మొహమ్మద్ నిరంజన్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తొలి మున్సిపల్ మహిళా చైర్ పర్సన్ గా ఎన్నిక కావడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబాబు , ఠాకూర్, నారయ్య, విజయ్, రమేష్ రెడ్డి, శ్రీనివాస చారి, శ్రీనివాస్ , సైదాచారి, వినోద్ కుమార్ లో ఉన్నారు



# దేవరకొండ ఖిల్లా దుర్గం లో భైరవ శిల్పం

## దేవరకొండ తాత్ర భైరవుడు

## కనుగొన్న కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు యునస్ ఫర్హాన్

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా దేవరకొండ కోట పాతబావికి సమీపాన పెద్దరాతిబండకు ఆరడుగుల ఎత్తున్న భైరవుని అర్ధశిల్పాన్ని కొత్త తెలంగాణ చరిత్రబృందం సభ్యుడు యూనస్ ఫర్హాన్ గుర్తించాడు. ఈ భైరవుని తలమీద జ్వాలామకుటం, పైన రెండు నాగులు కిరీటంవలె వున్నాయి. చతుర్భుజుడైన భైరవుని పరహస్తాలలో ఢమరుకం, త్రిశూలం, నిజహస్తాలలో కత్తి, రక్తపాత్రలున్నాయి. భైరవునిది త్రిభంగిమ శిల్పం. పాదాలు రెండు వైతస్తిక స్థితిలో ఎడమవైపుకు తిరిగివున్నాయి. భైరవునికి కుడివైపున నిలబడివున్న వ్యక్తి భైరవారాధకుడు. ఎడమవైపున ఉండవలసిన భక్తులున్న రాతిపొర రాలిపోయింది. ఎడమచేతికి దగ్గరలో మరొక మనిషి భైరవారాధనలో ఉన్నాడు. ఈ భైరవుడు తాంత్రిక భైరవుడు. ఇటువంటి భైరవశిల్పం ఇటీవలనే రాచకొండలో గుర్తించబడ్డది. రాచకొండ, దేవరకొండ పాలకులు వెలమప్రభువులే. వీరు ప్రధానంగా భైరవారాధకులు. వీరికోటలవద్ద, నిర్మాణాలవద్ద తప్పక భైరవశిల్పాలు కనిపిస్తాయి.



# మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన యునస్ ఫర్హాన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఖిల్లా దుర్గం అభివృద్ధి తోపాటు పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి మీ వంతు పాత్రగా ఎమ్మెల్యే మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ను కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు యునస్ ఫర్హాన్ కోరారు. శనివారం నూతనంగా ఎన్నికై దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ గా కొనసాగుతున్న పున్న శైలజ వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 18న, ప్రపంచ వారసత్వ దినోత్సవం ఉన్నందున ఆ కార్యక్రమాన్ని మున్సిపల్ ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని కోరారు ఆయన వెంట మునిసి అంజన్ లు ఉన్నారు.



# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను జయప్రదం చేయాలి

## దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ వస్కుల కృష్ణయ్య

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఆదివారం దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పార్టీ నాయకులు శ్రేణులు కార్యకర్తలు అభిమానులు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించాలని శనివారం ఆయన పిలుపునిచ్చారు. పార్టీ జెండాలను ఎగురవేయడంతో పాటు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని కోరారు.



# గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానించిన మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్

ఇటీవల వెలువడిన గురుకుల పాఠశాలలో సీట్లు పొందిన మైనంపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులకు సాత్విక్. వర్షిత. హన్విక్ అనే విద్యార్థులకు మరియ ఉపద్యాయురాలు భాగ్యలక్ష్మి గారికి నేడు మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ గారు పాలకవర్గ సభ్యులతో కలిసి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలూ నాయక్.పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్ .వార్డు సభ్యులు నాగరాజు. కిషన్. సునీత బద్దు. లక్ష్మీ ప్రశాంత్. ూచీవీ విద్యావతి. విజయ.ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి. అంగన్వాడీ ఆయా కలమ్మ. విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు




# దేవరకొండ లో ఐదు సిలిండర్లు పట్టివేత

**దేవరకొండ నీలగిరి వార్త**

జిల్లా పౌర సరఫరాల అధికారి నల్లగొండ ఆదేశానుసారము దేవరకొండ పట్టణములోని చికెన్ సెంటర్లు, హోటల్స్ , బేకరీస్ లలో డోమెస్టిక్ సిలిండర్స్ అక్రమముగా వినియోగిస్తున్నవారిపై సివిల్ సప్లయ్ ఎన్ఫోర్మెంట్ టీం దాడులు నిర్వహించి వారి నుండి 05 సిలిండర్లు హెచ్.పీ గ్యాస్ గోదాములో భద్రత నిమిత్తము అప్పగించనైనది ఇట్టి తనిఖీలో ఈ దాడులలో పాల్గొన్న డిప్యూటీ తహశీల్దార్ సివిల్ సప్లయ్స్ ఎస్ డి, ముబీన్, డిటి, జిపిఓ'ం పోలీస్ సిబ్బంది సైదులు మరియు సిబ్బంది పాల్గొన్నారు




# సమస్యల పరిష్కారం కోసం ఇంటింటికి సిపిఐ

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి 10 వరకు నిర్వహించే ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి ప్రజా విరాళాలు అందించాలని ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లంల యాదగిరి అధ్యక్షతన జరిగిన సిపిఐ పార్టీ సూర్యాపేట, తుంగతుర్తి నియోజవర్గ స్థాయి, జిల్లా కౌన్సిల్, ప్రజా సంఘాల బాధ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల వాగ్దానాలు అమలు చేసే దాంట్లో వైఫల్యాలు జరుగుతున్నాయని వాటిని అమలు చేసే వరకు ప్రజల వెంట ఉండి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారి సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ రాష్ట్రంలో సిద్ధంగా ఉందని అన్నారు. ఇకనుంచి సూర్యాపేట జిల్లా కేంద్రంలో వార్డులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని వారన్నారు ఇంటి స్థలాలు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇండ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, గుగులోతు రాజారాశీ, పెంద్ర కృష్ణ, తిరుమలగిరి మండల కార్యదర్శి కార్యదర్శి ఎస్కె ఫయాజ్, నీలా శ్రీనివాస్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జంపాల మల్లయ్య, నియోజవర్గ మహిళ సంఘం అధ్యక్షురాలు దేశ గాని హేమలత తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల అభివృద్ధికి వార్డ్ మెంబర్స్ వారధులు కావాలి

ఆదర్శ గ్రామం తయారు చేయడంలో వార్డుసభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలి"

## ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

## మండలంలో రెండోవ విడత ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:మార్చి 28:**

మునగాల:వార్డుసభ్యులు గ్రామాల అభివృద్ధికి వారధులు కావాలని, గ్రామస్వరాజ్య స్థాపనలో వారి పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎన్నికైన ప్రతి సభ్యుడు పంచాయతీరాజ్ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని 23.03.2026 నుండి 28.03.2026, వరకు రెండవ విడత 11 గ్రామాలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ అన్నారు, మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు ఏర్పాటు చేసిన 5 రోజుల శిక్షణ ముగింపు సందర్భంగా శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గ్రామ పంచాయతీపరిధిలో వార్డు సభ్యుల హక్కులు,బాధ్యతలు విధులను వివరిస్తూ పల్లె ప్రగతి పనులలో సభ్యులు భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి వార్డు సభ్యుడు తన పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా కృషి చెయ్యాలని వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకమైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు వార్డుల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్లు,లు అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు మెంబర్లకు ధృవీకరణ పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ డి నరేష్, పంచాయతీ సెక్రటరీలు,వార్డు మెంబర్లు,కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నేడుజరిగేరేపాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

## ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి డాక్టర్ వినయ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 28**




మునగాల:మండలపరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేడు జరిగే మెగా హెల్త్ క్యాంపు ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగాగ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ మెగా హెల్త్ క్యాంపును మండలంలోని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేసి మందులు పొందవలెనని తెలిపారు. నిపుణులు సేవలు: జనరల్ మెడిసిన్ గైనకాలజీ స్త్రీల వైద్య నిపుణురాలు, ఫెడీయాటిక్స్ పిల్లల వైద్యులు,కంటి వైద్యులు, దంత వైద్యులు,ఆర్థోపెడిక్, ఎముకల వైద్యులు, నిపుణుల చేత రోగులకు పరీక్షలు నిర్వహించబడును, లబ్ధిదారులకు వైద్య పరీక్షలు నిర్వహించబడును మరియు కావున మునగాల మండల ప్రజలు ఈ యొక్క మెగా హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# సీసీ రోడ్లు పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 20 వార్డులో సిసి రోడ్లు గత రెండు రోజుల నుంచి వేగంగా జరుగుతున్నాయి ప్రధానంగా వార్డులోని ఐబి వెనకాల స్వర్ణకార వీధి వెంట ఇరువైపులా రోడ్లను చేపట్టడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మరో రెండు మూడు రోజులలో పనులు పూర్తి చేయనున్నట్లు రోడ్లను నాణ్యతతో వేయడం జరుగుతుంది. వారి వెంట మున్సిపల్ ఏఈ రాజు సిబ్బంది లు ఉన్నారు.



# మాతృదేవోభవ మరియు యశోద హాస్పిటల్ హైదరాబాద్, సూర్యాపేట లైన్స్ క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో"

## మెగాఉచిత వైద్య కంటి శిబిరం ప్రారంభిస్తున్న సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 28**

మునగాల: మండలపరిధిలోని పరిధిలోని,వెంకట్రామాపురం గ్రామంలో, మాతృదేవోభవ మరియు యశోద హాస్పిటల్స్ హైదరాబాద్,లయన్స్ క్లబ్ సూర్యాపేట వారిసంయుక్త ఆధ్వర్యములో,మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ మరియు హైదరాబాద్‌కు చెందిన యశోద హాస్పిటల్స్,లయన్స్ క్లబ్ సూర్యాపేట సంయుక్త ఆధ్వర్యంలో ,మునగాల మండలం,వెంకట్రామాపురం గ్రామంలోని పంచాయతీ భవన కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత మెగావైద్య శిబిరం,కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈశిబిరంలో సుమారు రెండు వందలమందికి పైగా ప్రజలు ఉచిత వైద్య సేవలు పొందారు. ప్రత్యేకంగాఅధిక ఖర్చుతో నిర్వహించాల్సిన 2డి ఎకో, ఈసిజి లాంటి గుండె మరియు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించడంవిశేషం. మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ కోదాడ అధ్యక్షురాలు పబ్బా గీతాదేవి,కోశాధికారి ఇమ్మడి సతీష్ బాబు,మాజీ సర్పంచ్ గరినే శ్రీనివాసరావు మాట్లాడుతూ " పల్లె గ్రామాలలో గుండె పరీక్షలు,కంటి పరీక్షల ద్వారా ప్రజలకు తమ ఆరోగ్యం పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఈమహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యవర్గసభ్యులు, యశోదా వైద్య బృందం మరియు వారి స్టాఫ్ కు,లయన్స్ క్లబ్ సూర్యాపేట, పంచాయతీ అధికారులకు,సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.



ఈకార్యక్రమంలో మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ కోదాడ అధ్యక్షురాలు పబ్బా గీతాదేవి, కార్యదర్శి ఓరుగంటి రమాదేవి, కోశాధికారి ఇమ్మడి సతీష్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వెంపటి ప్రసాద్, గరినె శ్రీనివాసరావు (బుజ్జయ్య), చల్లా లక్ష్మీ, నరసయ్య, పైడిమర్రి మాధవి, జగిని ప్రసాద్ వెంకటరామపురం గ్రామసర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ తొగరు రమేష్, ఉపసర్పంచ్ అందే లక్ష్మీ, సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి జ్యోతి వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రథోత్సవం

**నాంపల్లి నీలగిరివార్త మార్చి 28:**

మండలంలోని శ్రీరామనవమి పురస్కరించుకొని కేతేపల్లి పస్నూర్ గ్రామంలో శనివారం అంగరంగ వైభవంగాసీతారామచంద్ర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూజారుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లలు, పెద్దలు కలిసి రథోత్సవం లాగారు. భక్తులు స్వామి వారికి కట్న కానుకలు సమర్పించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగాశ్రీశ్రీ ముత్యాలమ్మ బోనాలు, జిల్లా స్థాయి ఎడ్ల పందాలు కార్యక్రమం ఘనంగానిర్వహించారు విచ్చేసిన భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై కె,లింగారెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లు పెరికేటి రమేష్, కాశిమల్ల గోవర్ధన్ ఉప సర్పంచ్ దండిగా ఆంజనేయులు, వీరమల్ల సందీప్ గౌడ్ ఆయల కమిటీ చైర్మన్ రేగోజు నర్సింహ చారి ధర్మకర్తలు, గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రామ పట్టాభిషేకం మహోత్సవం

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

శ్రీ రామనవమి వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్లో శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహో త్సవ కమిటి ఆధ్వర్యంలో శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహోత్సవం, 49వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం నుండి శనివారం వరకు మూడు రోజుల పాటు శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.. శనివారం రాత్రి శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాన్ని అర్చకులు మంత్ర మూర్తి శంకర మూర్తి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షులు మీలా మహదేవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్యామ్ ప్రసాద్ ఉపాధ్యక్షులు కాసం జగన్ ,గుడిపాటి సురేష్, సంయుక్త కార్యదర్శు లు పోతుగంటి మనోహర్, బూర్ల మధు, వందనపు రజినీకాంత్, జూలకంటి ఉదయ్, నడిపల్లి ప్రవీణ్ మహంకాళి రమేష్, గుడిపాటి రమేష్, యామ లక్ష్మీనారాయణ, వీరవేల్లి విజయ శంకర్, గుండా శంకర్, పాలవరపు రంగనాథ్, తోట శ్రీనివాస్, మురారి శెట్టి శ్రీధర్, గరిణె ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలు వాహనాలు నడపడం చట్ట రిత్యా నేరం ప్రమాదకరం అవగాహన.. సదస్సు

## ఎక్కువ మంది వాహనాల్లో ప్రయాణం చేయడం ప్రమాదం.. మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 28**

మునగాల: ప్రయాణసమయంలో ప్రతిఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీసు శాఖ రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ ఏర్పాటు చేసినది దీనిలో భాగంగా శనివారం మునగాల పోలీసుల అధ్వర్యంలో మండలకేంద్రంలో అవగాహన కార్యక్రమశీఏర్పాటు చేసి హెల్మెట్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్ ప్రమాదం, పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదం అంటూ అవగాహన కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలకు, వాహనదారులకు హెల్మెట్ వినియోగం పట్ల అవగాహన కల్పించారు. ఈసందర్భంగా స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని సూచించారు. ద్విచక్ర వాహనంపై కూర్చునే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత హెల్మెట్ వినియోగం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ప్రతి పౌరుడు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాల పట్ల, సురక్షిత ప్రయాణం పట్ల, రహదారుల వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రతి ప్రయాణం




సురక్షిత గమ్యం చేరడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రజలకు రోడ్డు నియమాల పట్ల జాగ్రత్తల పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తుందని ప్రజలు వాహనదారులు గమనించాలని కోరారు. వాహనదారులు వాహనాలు నిదానంగా నడపాలని కోరారు.

# లచ్చయ్య మృతి బాధాకరం: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





## లచ్చయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మార్చి 28:**

గట్టుప్పల మండలం తెరటుపల్లి గ్రామానికి చెందిన టీపీసీసీ కోఆర్డినేటర్ అచ్చిన ఐలయ్య తండ్రి లచ్చయ్య అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం సోమవారం గ్రామానికి వచ్చి ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని ఓదార్చి కుటుంబానికి ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో అచ్చిన లచ్చయ్య మృతి చెందడం బాధాకరమని ఆయన కడవరకు సిపిఎం పార్టీకి సేవలు అందిస్తూ పేద ప్రజల పక్షాన భూస్వామ్యకు పెత్తందారీ వ్యవస్థ పై పోరాటం చేస్తూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు . కమ్యూనిస్టు పార్టీలో పనిచేయాలి అని పేద ప్రజల కోసం పోరాటం కోసం పాత తరం మనుషులకు ఒక పట్టుదలని నేటితరం యువత అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు, మల్లేశం,తదితరులు ఉన్నారు.

# ఎం.వి.ఐ కార్యాలయం ముందు లారీ యజమానుల అర్ధనగ్న ప్రదర్శన.

## క్యూఆర్ కోడ్ రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలి.

## కోదాడ లారీ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ,

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 28**

మునగాల:క్యూఆర్ కోడ్ రేడియం స్టిక్కర్ల పేరిట జరుగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ లారీ అసోసియేషన్ నాయకులు శనివారం కోదాడ ఎం.వి.ఐ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారిపై ఇక తమ ఒంటిపై బట్టలు తప్ప ఏమీ లేవని చొక్కాలు విప్పి అర్ధనగ్నంగా ప్రదర్శన చేస్తూ నిరసనను వ్యక్తం చేశారు. బయట మార్కెట్‌లో తక్కువ ధరకు లభించే రేడియం స్టిక్కర్లను, ప్రభుత్వం జీవో తీసుకువచ్చి ఏజెన్సీల ద్వారా అధిక ధరలకు విక్రయిస్తూ లారీ యజమానులను,ఇతర వాహనదారులను వేధిస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికే అనేక పన్నులతో మోయలేని భారంతో రవాణారంగం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నదని కొత్తగా తీసుకు వచ్చిన రేడియం స్టిక్కర్ల విధానం మరింత భారంగా మారిందన్నారు. ప్రభుత్వం స్పందించి ఈ దోపిడీని తక్షణమే అరికట్టాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, పెద్ది చంద్రమౌళి, కనగాల నాగేశ్వరరావు,లింగయ్య,గౌస్ బాబా,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ రామ పట్టాభిషేకం మహోత్సవం

## పూజలో పాల్గొన్న కాసం జగన్ దంపతులు

**నీలగిరి వార్త, సూర్యాపేట**

శ్రీ రామనవమి వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్లో శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహో త్సవ కమిటి ఆధ్వర్యంలో శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహోత్సవం, 49వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం నుండి శనివారం వరకు మూడు రోజుల పాటు శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.. శనివారం రాత్రి శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాన్ని అర్చకులు మంత్ర మూర్తి ఆదిత్య మూర్తి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వ్యాపారవేత్త కాసం జగన్ దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షులు మీలా మహదేవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్యామ్ ప్రసాద్, గుడిపాటి సురేష్, సంయుక్త కార్యదర్శు లు పోతుగంటి మనోహర్, బూర్ల మధు, వందనపు రజినీకాంత్, జూలకంటి ఉదయ్, నడిపల్లి ప్రవీణ్ మహంకాళి రమేష్, గుడిపాటి రమేష్, యామ లక్ష్మీనారాయణ, వీరవేల్లి విజయ శంకర్, గుండా శంకర్, పాలవరపు రంగనాథ్, తోట శ్రీనివాస్, మురారి శెట్టి శ్రీధర్, గరిణె ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.



# చెరువు మాదారంలో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం చెరువు మాదారం నందు వైద్యాధికారి ఐతీ. ఆర్. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగముగా చెరువు మాదారం నందు గ్రామ సర్పంచ్ అమరగాని ఎల్లయ్య అధ్యక్షతన ఈ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరమును సర్పంచ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగినది.ఈ వైద్య శిబిరం నందు ప్రముఖ వైద్య నిపుణులు ఐతీ. సునీల్ జనరల్ మెడిసిన్, ఐతీ. సూర్య శారద,స్త్రీ ప్రత్యేక వైద్య నిపుణులు, ఐతీ. పాషా పిల్లల వైద్య నిపుణులు, ఐతీ. పావని నేత్ర వైద్య నిపుణులు, ఐతీ. ఝా రాణి దంత వైద్య నిపుణులు , ఐతీ. రుష్మిత ఎముకల వైద్య నిపుణులు , అందరూ పాల్గొని వైద్య శిబిరం విజయవంతం చేయడం జరిగినది.మొత్తం 259 మందిని పరీక్షించి 8 మందిని మెరుగైన వైద్యనిమిత్తం ఖమ్మం ఏరియా హాస్పిటల్ కు పంపించడం జరిగినది .ఈ కార్యక్రమంలో హీఱా ఎర్రయ్య వీ=ా, గ్రామ సెక్రెటరీ భాషా , స్థానిక వైద్యాధికారులు ఐతీ. వీణ. సన, ఐతీ. ఎన్ నాగమణి, ఐతీ.. దీ.మాధవి జనూ.ౡ. శాంతి రాణి , ఎజూా లు వీరన్న చంద్రశేఖర్ నర్సింగ్ ఆఫీసర్ మార్తమ్మ గారు ఫార్మసిస్ట్ జోష్న ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ నర్సింగ్ ఆఫీసర్స్,సిబ్బంది పాలుగొన్నారు...



# రాజీ మార్గమే రాజ మార్గం

**ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం**

**రాజీ పడడానికి అవకాశం ఉన్న కేసులలో రాజీ పడవచ్చు**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్**

**న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 28:**

రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. గత లోక్ అదాలత్ లో 8490 కేసుల పరిష్కారం చేసి తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా 6వ స్థానంలో నిలిచిందన్నారు. ఇందులో 63 మోటారు వాహన ప్రమాదాల కేసులు పరిష్కరించి, 4 కోట్ల 28 లక్షల 98 వేల రూపాయలు పరిహారం క్రింద అందించామని ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారంలో జిల్లా ఇంకా మెరుగైన స్థానం సాధించాలన్నారు. ఇందుకు భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం,





చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, భేషజాలకు పోకుండా, ఇరువర్గాల గెలుపు లోక్ అదాలత్ లో ఉంటుందని అన్నారు. పగ, ద్వేషం, కక్ష, ప్రతీకారం ఉంచుకోవద్దని, మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని, శత్రువునైనా ప్రేమించే తత్వం అలవర్చుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి సెటిల్ మెంట్ కు సంబంధించి, ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి, సీనియర్ సివిల్ జడ్జ్, న్యాయ సేవా సదన్ ఇంచార్జ్ కార్యదర్శి కల్పన, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయాధికారులు, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# 104 సర్వీస్ ఉద్యోగులకు ?20.05 కోట్ల పెండింగ్ వేతనాల విడుదల.

**ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు.**

**బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు, టీజీపీఓయే.**



GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Budget Estimates 2025-26 - Budget Release Order for Rs. 20,05,00,000/- to COMMISSIONER OF HEALTH AND FAMILY WELF[ARE] HOD Orders - Issued.

FINANCE (EBSV) DEPARTMENT

BRO No.: 459 — Dated: 28-03[-2026]
Read the follo[wing]:
G.O.Ms.No.59, Finance (BG.I) Department, dt. 30-03-2001
G.O.Ms.No.55, Finance (BG) Department, dt. 30-03-2025
C.No.8894/D2025, HM & FW Department, dt. 15-03-2026
U.O.No.3633016-B/76/A2/EBS.V/2026 Finance(EBS.V) Department, dt. 24-03-2026

ORDER:
In pursuance of the orders issued in references read above, the COMMISSIONER OF HEALTH AND FAMILY WELFARE, HOD is hereby [accorded] a Budget Release Order for an amount of Rs. 20,05,00,000/- (Twenty Crore Five Lakh Only) Scheme As Reappropriated towards me[eting] the expenditure for payment of pending remuneration to the former (104) FDHS employees for the period from 01.04.2025 to 06.01.2026 under the following scheme.

(Rs. in ...)

| SrNo | Head of Account | Charged/ Voted | Provision in BE 2025-26 | Additional Amounts Sanctioned | Amounts Reappro-priated Authorized | Total Provision in BE 2025-26 | Amount Already Authorised | Amount Authorised Now |
|---|---|---|---|---|---|---|---|---|
| Scheme Name: Operational Cost of Fixed Day Health Services (FDHS)(104 Services); Procedure of Drawl of Funds: Adjustment to PD Account; Drawing Officer: Concerned DDO; Remarks: Adjustment to PD A/C No.287 | | | | | | | | |
| 1 | 2211-00-103-25-13-310-312 | V | 0 | 0 | 20,05.00 | 20,05.00 | 0 | 20,05.00 |
| Total BRO | | | 0 | 0 | 20,05.00 | 20,05.00 | 0 | 20,05.00 |

The (HEALTH, MEDICAL & FAMILY WELFARE DEPARTMENT, SECRETARIAT DEPARTMENT), Shall take necessary action for ... of administrative sanction as per instructions issued in U.O Note No. 29875-A/1283/A1/BG.I/2006, Finance (BG.I) Department, dt.25.11.2006.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SIKTA PATNAIK
SPECIAL SECRETARY TO GOVERN[MENT]

To
HEALTH, MEDICAL & FAMILY WELFARE DEPARTMENT, SECRETARIAT DEPARTMENT
COMMISSIONER OF HEALTH AND FAMILY WELFARE, HOD
The Director of Treasuries & Accounts, Telangana, Hyderabad
The Director Works and Accounts, Telangana, Hyderabad
The Pay & Accounts Officer, Telangana, Hyderabad
The Accountant General, Telangana, Hyderabad
SF/SC.

// FORWARDED BY ORDER //
SECTION OFF[ICER]

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ ప్రభుత్వం లేఖ నెం. దీ=ా చీశీ.459, తేది 28-03-2026 ద్వారా ?20 కోట్లు 5 లక్షలు విడుదల చేస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శిక్తా పట్నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఉత్తర్వుల ప్రకారం ఏప్రిల్ 2025 నుండి 6, జనవరి 2026 వరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు 104 సర్వీస్‌లో పనిచేసిన ఉద్యోగుల కు విడుదల చేయబడుతున్నాయి.ఈ సమస్య పరిష్కారం కోసం తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ (౧ ఉూూ) రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పలు దఫాలుగా ముఖ్యమంత్రి , ఫైనాన్స్ మినిస్టర్ , హెల్త్ మినిస్టర్ , ప్రిన్సిపల్ సెక్రటరీ , ఫైనాన్స్ సెక్రటరీ కమిషనర్ ఆఫ్ హెల్త్ ను కలసి రీప్రజెంటేషన్స్ ఇవ్వడం, చర్చలు జరపడం జరిగింది.ఈ నిరంతర కృషి ఫలితంగా ప్రభుత్వం పెండింగ్ వేతనాల విడుదలకు ఆమోదం తెలిపింది.అలాగే రీడిప్లాయ్‌మెంట్ ద్వారా పోస్టింగ్స్ కల్పించినందుకు కూడా ౧ ఉూూ సెంట్రల్ కమిటీ తరపున ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.104 సర్వీస్‌లో పనిచేసిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ తో పాటు లీగల్ అడ్వైజర్ శ్రీ ఎన్. శ్యాం సుందర్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కండకట్ల శరత్ బాబు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ జాలిగామ అశోక్, స్టేట్ కోశాధికారి యాదయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, కార్యదర్శి ఆనంద్ కుమార్ తదితర నాయకులు కృషి చేసినట్లు తెలిపారు.

# గర్జించనున్న వరంగల్.. కదలరండి హిందూ బంధువులారా.

**ఏప్రిల్ 2న విశ్వహిందూ పరిషత్ - బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భారీ.**

**"వీర హనుమాన్ విజయ యాత్ర".**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ హనుమత్ శక్తికి, హిందూ ఐక్యతకు ప్రతీకగా వరంగల్ మహానగరం మరోసారి కాషాయమయం కాబోతోంది. విశ్వహిందూ పరిషత్ - బజరంగ్ దళ్ వరంగల్ మహానగర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2, చైత్ర శుద్ధ పౌర్ణమి (గురువారం) నాడు హనుమాన్ జయంతి పురస్కరించుకుని అత్యంత వైభవంగా "వీర హనుమాన్ విజయ యాత్ర" (బైక్ ర్యాలీ) నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను, రూట్ మ్యాప్‌ను జిల్లా అధ్యక్షులు కేసిరెడ్డి జైపాల్ రెడ్డి , కార్యదర్శి ఎలగందుల రాజుగారు సహ కార్యదర్శి నాగరాజు నంగునూరి శనివారం మహంకాళి దేవాలయం వద్ద జరిగిన ప్రెస్ మీట్‌లో విడుదల చేశారు.?యాత్ర సాగే మార్గం (రూట్ మ్యాప్):?ఈ భారీ బైక్ ర్యాలీ సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభమవుతుంది.ప్రారంభం: ప్రపంచాయి పేటలోని మహంకాళి దేవాలయం.మార్గం: ఉరుసు ? కరీమాబాద్ ? బ్రాంచ్ కుంట ? అండర్ బ్రిడ్జి ? పోస్ట్ ఆఫీస్ ? కాశీబుగ్గ జంక్షన్ ? ఎంజీఎం జంక్షన్ ? అలంకార్ జంక్షన్ ? ములుగు రోడ్ జంక్షన్ ? హన్మకొండ చౌరస్తా.ముగింపు: బాలసముద్రంలోని హైగ్రీవ చారి కాంపౌండ్.కార్యక్రమ ప్రత్యేకతలుసాయంత్రం 6:30 గంటలకు ముగింపు సభ ప్రారంభం.ముగింపు ప్రారంభ వేడుకల్లో కనువిందు చేసే సాంస్కృతిక ప్రదర్శనలు.?ముఖ్య వక్తలచే ధార్మిక ప్రసంగాలు సనాతన ధర్మ పరిరక్షణపై అవగాహన.

"ఇది కేవలం ఒక సంస్థ చేసే కార్యక్రమం కాదు.. ఇది ప్రతి హిందువు బాధ్యత. మన సంస్కృతిని, సంప్రదాయాన్ని చాటిచెప్పడానికి, హిందూ సమాజం యొక్క ఐక్యతను ప్రదర్శించడానికి ఇది ఒక గొప్ప అవకాశం."విశ్వహిందూ కోరుతున్నాము.ఈ ప్రెస్ మీట్‌లో




పరిషత్ ప్రతినిధులు ?ముఖ్య విన్నపంప్రతి ఒక్క హిందూ సోదరుడు తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ విజయ యాత్రలో పాల్గొనాలి. ప్రతి కార్యకర్త తన చుట్టుపక్కల ఉన్న హిందూ బంధువులను మేల్కొలిపి, ఈ శక్తి ప్రదర్శనలో భాగస్వాములను చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఆలయ అర్చకులు, ధర్మ పరిరక్షకులు, హిందూ సంఘాలు అందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ యాత్రను విజయవంతం చేయవలసిందిగా కిలానగర్ ప్రకండ అధ్యక్షులు శ్రీ రామ రాకేష్, కార్యదర్శి తాళ్లపల్లి రమేష్, గండి నాగరాజు,అశోక్ ఆకుతోట కిరణ్,పరమేష్, తాటిపాముల శరత్, మందాటిసందీప్ మరియు హన్మకొండ ప్రకండ అధ్యక్షులు పెండ్లి సునంద్ కుమార్, కార్యదర్శి రామకృష్ణ, సీతా వెంకటేష్, మహంకాళి గుడి కమిటీ సభ్యులు మొగులయ్య చక్రపాణి కపిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాల ఆస్తి పన్నుల చెల్లింపుల పై దృష్టి సారించండి.



**హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.**

**కాశీ బుగ్గ ఈ-సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్నుల చెల్లింపుల పై దృష్టి సారించి వసూళ్లు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.శనివారం వరంగల్ పరిధి లోని కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయ ఆవరణ లో గల ఈ-సేవా కేంద్రం తో పాటు వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న పన్ను వసూళ్ల విధానాన్ని పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భం గా కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయ ఆవరణ లో గల ఈ-సేవా కేంద్రం లో ఆకస్మికంగా సందర్శించి పన్నుల సేకరణ తీరును, ప్రభుత్వ ఆస్తుల బిల్లుల చెల్లింపు తదితర అంశాలను అడిగి తెలుసుకొని మొండి బకాయి ల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నగర పరిధి లోని బకాయి లు పడి ఉన్న రైల్వే, పోస్టాఫీసులు, కే ఎం సి తదితర ప్రభుత్వ కార్యాలయాల కు నోటీసులు అందజేసి వెంటనే పన్నులు చెల్లించేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి రెవెన్యు అధికారులు రావుల ఆనంద్,



శ్రీనివాస్, ఆర్ ఐ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పర్యటన

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పర్యటించారు. ఈసందర్భంగా కొరట్లగూడెం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.నేలకొండపల్లి వాసి రామదాసు భద్రాచలం లో ఎన్నో కష్టాలు పడి రామాలయం నిర్మించారన్నారు.గత ప్రభుత్వం భద్రాచలం ఆలయాన్ని పట్టించుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు,ప్రజల కోరిక మేరకు విడతల వారీగా 560 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నరన్నారు.కేటీఆర్, కవిత లాంటి వాళ్లు ఖమ్మం వచ్చి అవాకులు చెవాకులు పేలుతున్నరని ఆయన మండిపడ్డారు.గత పది సంవత్సరాల్లో అధికారంలో ఉండి వారు చేయని పనులు ముగ్గురు మంత్రులు చేసి చూపిస్తున్నరన్నారు. జాతీయం రహదారులు,సాగు నీటి ప్రాజెక్టులు,విద్యారంగంలో, వైద్య రంగం లో ఖమ్మం జిల్లాను ముందుకు తీసుకుపోతున్నరని ఆయన చెప్పారు.పది సంవత్సరాల దీ=ా పాలనలో ఒక్క రెషన్ కార్డు ఇవ్వలేదని ఇందిరమ్మ ప్రభుత్వం లో పేదలకు రేషన్ కార్డులు ఇచ్చి సన్నబియ్యం ఇస్తున్నామని ఆయన వెల్లడించారు .రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని ఆయన అన్నారు.దీ=ా పది సంవత్సరాల్లో చేయలేని పనులు కాంగ్రెస్ చేస్తుందని ఆ పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని ఆయన విమర్శించారు జ.సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్,మాజీ మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు,నెల్లూరి భద్రయ్య,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని,నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, రాయగూడెం ,రామచంద్రాపురం సర్పంచ్లు బోయిన వేణు,దుద్దేల పవన్,కాంగ్రెస్ నాయకులు నంబూరి రామారావు, కొత్తపల్లి సుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు...



## రైతు వ్యతిరేక ప్రభుత్వం పై ఉద్యమం తప్పదు

## కొనుగోలు కేంద్రాల పట్ల నిర్లక్ష్యం తగదు.

### కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ కుమార్.

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రైతు వ్యతిరేక తెలంగాణ ప్రభుత్వం పై క్షేత్ర స్థాయిలో ఉద్యమం తప్పదని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చాదా కిరణ్ కుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చారని.. అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను విస్మరించారని ఆరోపించారు. పంటలు చేతికొచ్చినప్పటికీ, విక్రయించుకునేందుకు కేంద్రాలు లేక అవస్థలు పడుతున్నారని అన్నారు. దళారులు రైతులు వద్ద వారికిష్టం వచ్చిన ధరలకు కొనుగోలు చేస్తున్నారని విమర్శించాడు.ప్రభుత్వం కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్. చేశారు. ధాన్యం కు బోనస్ తరహా లోనే చెరుకు, మొక్కజొన్న పంటలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతు సమస్యలు పరిష్కరించకుంటే వారి అగ్రహం కు గురికాక తప్పదని హెచ్చరించారు. రైతాంగం వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ... దశల వారీగా ఉద్యమాలకు కార్యచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుల్లా సత్యనారాయణ, బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పాలుగోన్నారు..



# చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉన్నం వెంకయ్య

**సిపిఎం కార్యాలయాలు సామాజిక దేవాలయాలు**

**తెలంగాణ రాష్ట్ర ఫ్రీడమ్ ఫైటర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఉన్నం వెంకయ్య**

**ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం**

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో సిపిఐ(ఎం) కార్యాలయాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకే పరిమితం కాకుండా విస్తృతమైన సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక దేవాలయాలుగా వర్ధిల్లుతూ ప్రజల ఆదరాభిమానాలను పొందడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఫ్రీడమ్ ఫైటర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఉన్నం వెంకయ్య, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షులు గెల్లా జగన్మోహన్రావు, సత్యసాయి సేవా సమితి చైర్మన్ గెల్లా వెంకటరమణగుప్తా అన్నారు. గురువారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో ఎన్ జి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతక్కి వెంకటరమణ రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఉన్నం వెంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు ఆధ్వర్యంలో సిపిఐ(ఎం) కార్యాలయంలో గత మూడు సంవత్సరాలకు పైగా నెల నెల వైద్య శిబిరం, మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం, యువతకు కంప్యూటర్ శిక్షణ కేంద్రం వంటి సేవా కార్యక్రమాలతో పేదలకు అండగా నిలవడం, వారి అభివృద్ధికి దోహదపడటం సంతోషకరమన్నారు. వృద్ధాప్యంలో కన్న తల్లిదండ్రులనే సరిగా పట్టించుకోలేని కొడుకులు ఉన్న ప్రస్తుత సమాజంలో పేద ప్రజల సమస్యల పరిష్కారం, వారి బాగోగుల కోసం ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలను నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. వారు నిర్వహించే సేవ కార్యక్రమాలలో తాము కూడా భాగస్వాములు కావడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఎన్జీఆర్ ఫౌండేషన్ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కె.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, ఏటుకూరి వెంకటరామారావు, వల్లంచెట్ల భాస్కరరావు, చెరువు నరసింహారావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, కొంగర నారాయణరావు, సామల మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.



## హోరాహోరీగా కబడ్డీ పోటీలు

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. నేలకొండపల్లి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖమ్మం, నల్లగొండ, భద్రాధి కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాల స్థాయిలో జరుగుతున్న కబడ్డీ పోటీలు రసవత్తరంగా మారాయి. శుక్రవారం నాలుగు జిల్లాల జట్టు మధ్య పోటీ ఉత్కంఠభరితంగా సాగింది. ఈ పోటీలను క్రీడాకారులు ఆసక్తిగా తిలకించారు. ముగింపు పోటీలు. ఉత్కంఠతగా సాగే పోటీలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల అంజని, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, నిర్వహాకులు పంచాయతీ వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్, మన్నె నరేష్, కాసాని సందీప్, సోడెపాంగు ప్రశాంత్, రాయపూడి రోహిత్నాధ్. తోట వాసు, చింతమళ్ల వెంకటేష్, కె.రమేష్, మహేష్, కొడిచెక్క శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఒక నాయకుడు కాదు..ఒక యుగం! మన భారత ప్రధాని నరేంద్ర మోడీ.

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాళ్ల వెంకటరమణ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేత ఆధ్వర్యంలో ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కాశిబుగ్గ చౌరస్తాలో ఘనంగా పాలాభిషేకం,పుష్పాభిషేకశీ స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొని మాట్లాడుతూ ఒక నాయకుడు కాదు... ఒక యుగం!8,930 రోజుల రికార్డును చెరిపేసి...8,931 రోజుల ప్రజాసేవతో చరిత్రను తిరగరాసిన మహానేత!గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన సేవా యాత్ర...భారత ప్రధానమంత్రిగా శిఖరాన్ని చేరింది!అత్యధిక కాలం గుజరాత్ ముఖ్యమంత్రిఅనుభవంతో దేశాన్ని నడిపిస్తున్న ప్రధానమంత్రి స్వాతంత్ర్యం తర్వాత పుట్టిన తొలి ప్రధాని2014, 2019, 2024 -- వరుస విజయాల విజేత ఇది కేవలం ఒక రికార్డు కాదు దేశం కోసం అంకితమైన జీవితానికి జీవంత సాక్ష్యం!

“సేవే ధర్మం... సేవే మోదీ మార్గం!” అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి,కందిమల్ల మహేష్,ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళి కృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రపు సత్యనారాయణ,జిల్లా నాయకులు ఎర్రబెల్లి వినీత్ రావు,ఓబీసీ జిల్లా నాయకులు సిద్దోజు శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోమాకుల నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు రాకేష్,చొల్లేటి రాఘవ చారి,ఉపాధ్యక్షులు మామిడాల సతీష్, మండల నాయకులు ముచ్చర్ల ప్రభాకర్,మడిపెల్లి నాగరాజు గౌడ్,అల్లి అజయ్,వంగరి ప్రదీప్,పల్లకొండ కోటి,రవిరాం తేజ,చిమ్మని శ్రీకాంత్,చింతం రాజు,తిలక్,బ్రాహ్మం తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమం పూర్తి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల కార్యాలయం లో నూతన సర్పంచ్ లకు గత 5 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిసించి శిక్షణ కార్యక్రమం భాగంగా చందుర్తి మండలం బోయిన్పల్లి మండలం ముస్తాబాద్ మండలం మూడు మండలాల నూతన సర్పంచులకు ఐదు రోజులు సర్పంచ్ ట్రైనింగ్ పూర్తి చేసిన అన్ని గ్రామాల సర్పంచులు ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి ఎంపీడీవో మరియు చందుర్తి ఎంపీ ఓ కొనరావుపేట ఈజీఎస్ ఏపీవో తదితరులు పాల్గొన్నారు.





# త్యాగాల పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి ఆర్థికంగా సహకరించి ఆదరించండి.

### సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త




శనివారం శివనగర్ తమ్మెర భవన్ లో సిపిఐ వరంగల్ మండల సమితి సమావేశం మస్క సుధీర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ భారత గడ్డపై వందేళ్ళు పూర్తి చేసుకొని దేశాన్ని, మతోన్మాద, కార్పోరేట్ కభంద హస్తాల నుండి విముక్తి చేసి సమసమాజ స్థాపనకై రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), కార్మిక, రైతు, మహిళ, విద్యార్థి, యువజన, కవులు, కళాకారులు తదితర ప్రజాసంఘాలు నిర్మించి వెట్టి చాకిరి విముక్తి, కార్మికులను, కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ. ఈ దశాబ్దకాలంలో ఎన్నో పోరాటాలు, ఎన్నోత్యాగాలు, ఎంతో మంది అమరవీరుల రక్తతర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారతదేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నది.నిరంకుశ నిజాంను గద్దె దించడానికి సాగిన మహత్తర తెలంగాణా సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణత్యాగాలతో మూడు వేల గ్రామాలను విముక్తి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది. ఆ పోరాట స్ఫూర్తితో నేటికి తెలంగాణ అంటే పోరాటాల గడ్డగా బాసిల్లుతున్నది. దేశంలో అనేక ప్రాంతాలలో “దున్నేవాడికి భూమి కావాలని – భూ సంస్కరణల” కోసం వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐదనినేడు దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష, ప్రజాతంత్ర, పురోగామి శక్తులు కోరుకుటున్నాయి. ఈ నేపద్యంలో తెలంగాణలో ఇంటింటికి సిపిఐలో భాగంగా పార్టీ కార్యకర్తలు మీ సహాయం కోరుతూ మీ వద్దకు వస్తున్నారు. కావున శ్రేయోభిలాషులు, వ్యాపారులు, కార్మికులు, ఉద్యోగస్తులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు తమ వంతుగా విరాళాలు అందించి పోరాటాల పార్టీకి చేయూతనివ్వాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లస్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు అవుతున్న ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు, ఇండ్లు వేసుకుని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా పేదలకు పంచడానికి కట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లను త్వరగా పేద ప్రజలకు పెంచాలని లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకు పంచుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్ దండు లక్ష్మణ్, వరంగల్ మండల కార్యదర్శి గుండె బద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స రవీంధర్ మండల సహాయ కార్యదర్శిలు జన్ను రవి పరికరాల రమేష్ నాయకులు ల్యాదల్ల శరత్ తాళ్లపల్లి రాహేల లావుడియా దస్రు చిలకల రాజు ఆరే రాజు మనోహర్ షబానా విక్టోరియా సంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మాజీపేట అంగన్వాడీ కేంద్రం 2 లో శ్రీమంతలు, అక్షరభ్యాసం అన్నప్రసన్న కార్యక్రమం









నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ముఖ్య అతిథిగా సర్పంచ్ జంకే మధు

**ఈసిసిఇ డే ఏఎల్ఎంఎస్సి కమిటీ (ఆరోగ్యలక్ష్మీ కమిటీ ) సమావేశం**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం రూరల్ హన్మాజీపేట గ్రామంలో వేములవాడ ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు ఈసిసిఇ డే కార్యక్రమం ఏఎల్ఎంఎస్సి కమిటీ (ఆరోగ్యలక్ష్మీ కమిటీ ) సమావేశంలో జంకె మధు ఉపసర్పంచ్ ఆవూనూరి శంకరవ్వ వార్డ్ మెంబర్ గొర్రె నర్సవ్వ లావణ్య వార్డ్ మెంబర్ సభ్యులు, పిల్లల తల్లులు ఉన్నారు సర్పంచ్ జింకె మధు పండ్లు, డ్రై ఫ్రూట్స్ గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసారు. మరియు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే విటమిన్ ఆహారం తీసుకోవాలని పాలు పండ్లు కూరగాయలు పౌష్టికాహారాలు తీసుకోవాలని సర్పంచ్ జంకె మధు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అమృత ఆయా సుశీల గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ గౌడ సత్రం సేవలు తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శం

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో పట్టణంలో నిర్వహిస్తున్న అఖిల భారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్రం సేవలు యావత్తు తెలంగాణ రాష్టానికి ఆదర్శమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు.కల్మషం లేని మనసుతో చేస్తున్న ఈ సేవలను గౌడ కుల బాంధవులు విస్తృతంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శనివారం కరీంనగర్ పట్టణంలోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో గౌడ సత్రం చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గౌడ కులస్తుల అభ్యున్నతికి కట్టుబడి సినీ నటుడు డాక్టర్ సుమన్ సారథ్యంలో వేములవాడలో గౌడ సత్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించేందుకు వచ్చే గౌడ భక్తులకు నిత్యం అన్నదాన సేవలు అందించే ఈ సత్రం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందనీ పేర్కొన్నారు.తెలంగాణలో గౌడ సత్రం ద్వారా భక్తులకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించడం అభినందనీయ మన్నారు.ఇంత గొప్ప సేవా కార్యక్రమానికి సినీ నటుడు సుమన్ గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో సత్రం సమర్థవంతంగా నడవడం గర్వకారణమని తెలిపారు.భవిష్యత్తులో ఈ సత్రానికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.చిన్న వయసులోనే గౌడ సమాజానికి విశేష సేవలు అందిస్తున్న మహంకాళి శ్రీనివాస్ గౌడ్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు.రానున్న రోజుల్లో ఈ సత్రం మరింత విస్తరించి మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు,కాశి పీఠాధిపతి శ్రీమాన్,బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు రేగుల మల్లికార్జున్,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోల కృష్ణస్వామి,రాష్ట్ర నాయకులు దాది అశోక్,గౌడ సత్రం డైరెక్టర్లు సురగొని రాజు,భైరవుని దేవయ్య, అబ్బ గొని సురేష్,రావుల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# వృద్ధ కళాకారులకు పెన్షన్లు అందజేయాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల గ్రామంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'చిరుతల రామాయణం' ముగింపు నాటక ప్రదర్శన ఘనంగా జరిగింది. శ్రీరామాంజనేయ కళాబృందం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా సాగుతున్న ఈ ప్రదర్శనకు గ్రామ సర్పంచ్ అసోద శ్రీనివాస్, ఉపసర్పంచ్ నీలం ఓదెలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, ఇతర సంఘాల నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అసోద శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమ గ్రామంలో గత 50 ఏళ్లుగా కళాకారులు చిరుతల రామాయణ నాటకాలను ప్రదర్శిస్తూ కళను కాపాడుతుండటం ఎంతో గర్వకారణమని కొనియాడారు. అనంతరం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడుతూ.. ప్రపంచ రంగస్థల దినోత్సవం వేళ కళాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. జీవితాంతం కళ కోసం శ్రమించే వృద్ధ కళాకారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వారికి కొత్తగా వృద్ధాప్య పెన్షన్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కళాకారుల నటనతో పాత్రలకు జీవం పోస్తున్న తీరు అద్భుతమని అభినందించారు.ఈ ప్రదర్శనలో సుమారు 25 మందికి పైగా కళాకారులు రామాయణంలోని వివిధ ఘట్టాలను రసవత్తరంగా ప్రదర్శించారు. శ్రీరామాంజనేయ కళాబృందం సభ్యులు, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని కళాకారులను ఘనంగా సన్మానించారు. ముగింపు వేడుకలకు విచ్చేసిన నాయకులకు, గ్రామ ప్రజలకు కళా బృందం తరపున నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




పేరు – పాత్ర కనుకయ్య – పంతులు
భాస్కర్ – దశరథుడు
కోమురయ్య – రాముడు
రమేష్ – లక్ష్మణుడు
అజయ్ – భరతుడు
రాము – శత్రఘ్నుడు
రవి – రావణాసురుడు
సతీష్ – విశ్వామిత్రుడు
మహేష్ – మారీచ
నాగరాజు – శుభాబు
శంకర్(మన్నేంపల్లి ) – తాటకి
శ్రీపతి – వశిష్ఠుడు
నికిల్ – అహల్య
సంపత్ – జనకుడు
సంపత్ (ఖాదరగూడెం) – పంతులు
శ్రీను – మందర
అనిల్ – కైక
అనిల్ – శూర్పణ
కుమార్ – సీత
రాము – మాయలేడి
శ్రీను – జటాయువు
మహేష్ – సుగ్రీవుడు
సంపత్ (ముంజంపల్లి) – ఆంజనేయుడు
శంకర్ (రామకృష్ణ కాలనీ) – వాలి
శ్రీపతి – అంగదుడు
శ్రీను – తార
నాగరాజు – సురస
అంజయ్య – లంకిణి
అక్షిత – దేవగణం
అజయ్ – మండోదరి
రాజిరెడ్డి (ముంజంపల్లి) – అక్షయుడు
నర్సయ్య – ఇంద్రజిత్తు
కొమురయ్య – విభీషణుడు
రవి – సముద్రుడు
వివేక్, యశ్వంత్, సాయి , అక్షిత, అనీష్ – రాక్షసులు

# కోటగిరి, పోతంగల్, రుద్రూర్, మండలాల్లో వరి కోత మిషన్లు స్టార్ట్ కావడంతో బిజెపి నాయకులు కోనేరు శశాంక్ సందర్శించారు.

**కోటగిరి,/ పోతంగల్, నీలగిరి వార్త ప్రతినిధి.**

బాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రూరు, కోటగిరి, పొతంగల్ మండలాలలో వరి కోతలు మొదలైన సందర్భంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు కోనేరు శశాంక్ గారు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతస్థాయి పర్యటన చేసి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు విధానాన్ని తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వము కొనుగోలు కేంద్రాన్ని (గవర్నమెంట్ కాంటాను) ప్రారంభించకపోవడంతో రైతులు దళారుల వద్ద తీవ్రంగా నష్టపోతున్నారనీ విచారం వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక ఒక్క క్వింటాకు 300 నుంచి 400 రూపాయల వరకు నష్టపోతున్నారు రైతుల గోషను గమనించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బాన్సువాడ బిజెపి నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ గారు డిమాండ్ చేశారు. లేనియెడల రైతులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తీవ్రంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, బీజేపీ కోటగిరి మండల అధ్యక్షులు ఏముల నవీన్ రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ నియోజకవర్గ సీనియర్ నాయకులు మార్కెలి ప్రకాష్ పటేల్,వడ్లసాయినాథ్, గుంజరి జగదీష్, కమ్మరి శివశంకర్,మామిడి శ్రీనివాస్,సాయిలు, సీనియర్ నాయకులు జీలకర్ర విజయ్, గణేష్ పటేల్, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



# భక్తిశ్రద్ధలతో హనుమాన్ అభిషేకము హనుమాన్ చాలీసా పారాయణం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ విష్ణు నాయక్ తండాలో భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలను హనుమాన్ చాలీసా పారాయణన్ని వైభవంగా జరిపించారు ధర్మజాగరణ సంస్థ ఆధ్వర్యంలో అడ్వకేట్ ప్రభాకర్ సమన్వయ కార్యకర్త కాముని శంకర్ అనూష మల్లేషము ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి వారికి పూజలు గ్రామ ప్రజలతో కలిసి అత్యంత వేడుకగా నిర్వహించారు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ఆంజనేయ స్వామివారికి సింధూర పూజలు జరిపించి భక్తితో హనుమాన్ చాలీసా పారాయణ అని పఠించారు జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ భక్తులు స్వామివారి సేవలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు




# గురుకులలో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుకుంటున్న విద్యార్థి నేరెళ్ల విగ్నేష్ గౌడ్ అనే విద్యార్థి మహాత్మా జ్యోతిభా పూలే లింగంపేట చందుర్తి మండలంలో సీటు సాధించినందుకు గాను మండల విద్యాధికారి వినయ కుమార్. ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్ శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రయోజకులుగా మార్చుటకు ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి శక్తికి మించి పని చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మ, ఎగోళం మాదవి, యాస నవ్య ఉప సర్పంచ్ శెనిగరపు స్వామి పాల్గొన్నారు



# పీఆర్సీ అమలుపై మాట తప్పడం సరికాదు: ఎస్టీయూ

## ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రభుత్వం ఏర్పడిన ఆర్నెల్లలోనే పీఆర్సీ సిఫార్సులను అమలు చేస్తామని ఇచ్చిన మాట తప్పడం సరికాదని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ అన్నారు. పట్టణంలోని ఆర్?అండ్?బీ గెస్ట్?హౌస్?లో శనివారం ఏర్పాటు చేసిన జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.జుట్టు గజేందర్? మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్?ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం ప్రతినెలా రూ.1500 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కావడంలేదని విమర్శించారు. బకాయిపడిన నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల ఆరోగ్య కార్డుల పథకం వెంటనే అమలు చేయాలన్నారు.మోడల్, గురుకుల, ఆశ్రమ, కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్? చేశారు. సమగ్ర శిక్ష, కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సమ్మె కాలం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇటీవల ఉద్యోగ విరమణ కారణంగా ఖాళీ అయిన జిల్లా అధ్యక్ష స్థానంలో సయ్యద్ ఖలీమొద్దీన్?ను అధ్యక్షుడిగా, అదనపు ప్రధాన కార్యదర్శిగా నాజియా మస్రత్, ఆర్థిక కార్యదర్శిగా శ్రీనివాస్?ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సాబేర్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి పంపరి ప్రవీణ్ కుమార్, రాజు, రిజ్వానా అఫ్రీన్, ఎండీ ఖాజా మొయినుద్దీన్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.




## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మద్నూర్ మండలం పరిధిలోని శివారులో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి, గ్రౌండింగ్ నిర్మాణ తీరు పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కలిగిన ఉత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించేలా స్కూల్ నిర్మాణం చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ అధికారి అశోక్, డీఈఓ రాజు, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు ఈ తనిఖీలో పాల్గొన్నారు.





## జర్నలిస్టులకు అక్రెడిటేషన్ దరఖాస్తు గడువు ఏప్రిల్ 6 వరకు పొడిగింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులు తమ అక్రెడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువును ఏప్రిల్ 6వ తేదీ వరకు పొడిగించినట్లు ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు మాత్రమే కార్డులు మంజూరు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక విడుదల చేసిన ప్రకటన ప్రకారం, జర్నలిస్టులు తమ అక్రెడిటేషన్ కార్డుల కోసం ఏప్రిల్ 6లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఈ ప్రక్రియలో భాగంగా, జర్నలిస్టులు తమ యాజమాన్యాల నుండి సిఫార్సు లేఖ, పేపర్ కటింగులు, విద్యార్హతల సర్టిఫికెట్లు, మరియు ఇతర అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.ఇండిపెండెంట్ జర్నలిస్టులు తమ వార్తా కటింగులతో పాటు, తాము పనిచేస్తున్న పత్రిక ఎడిటర్ నుండి ధ్రువీకరణ లేఖను పొందాలి. అలాగే, తాము ఇతర వృత్తులలో లేదా ప్రభుత్వ పదవులలో లేనట్లు సెల్ఫ్ డిక్లరేషన్ కూడా సమర్పించాలని సూచించారు. ఈ పత్రాలన్నింటినీ హార్డ్ కాపీ రూపంలో సంబంధిత డిపిఆర్ఓ కార్యాలయాలలో అందజేయడంతో పాటు, ఆన్‌లైన్‌లోనూ అప్లికేషన్‌ను పూర్తి చేయాలి.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత కలిగిన జర్నలిస్టులకే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయబడతాయని స్పెషల్ కమిషనర్ స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం అందించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయనున్నట్లు ఆమె హెచ్చరించారు.రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ ఇప్పటికే రెండుసార్లు సమావేశమై, జీఓ అమలు మరియు విధి విధానాలపై చర్చించింది. అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని, అర్హత ప్రమాణాలను పూర్తి చేసిన జర్నలిస్టులకు కార్డులు జారీ చేసే చర్యలు తీసుకుంటున్నామని కమిటీ తెలిపింది.

# వేములవాడలో గంజాయి సాగు కలకలం: యూపీ వ్యక్తి అరెస్ట్

### అగ్రహారం శివారులో గంజాయి మొక్కల స్వాధీనం నిందితుడికి రిమాండ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని అగ్రహారం గ్రామ శివారులో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అచ్చే లాల్ అనే వ్యక్తి అగ్రహారం శివారులో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ సమాచారంపై తక్షణమే స్పందించిన ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, అక్కడ సాగు చేస్తున్న గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై శ్రీనివాస్, పిసి మహిపాల్, పిసి సంతోష్ మరియు హోంగార్డ్ ఆనంద్‌లను డీఎస్పీ ఏ. శ్రీనివాసులు అభినందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా లేదా విక్రయించినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన



ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య పదవ తరగతి పరీక్షలు



### పరీక్షా కేంద్రాలను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హై స్కూల్ మరియు జీవధాన్ హై స్కూల్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర, ఐపీఎస్ స్వయంగా సందర్శించి, అక్కడి ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఎస్పీ తనిఖీ చేసి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగుతున్నట్లు నిర్ధారించుకొని, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163163 దీచీూ సెక్షన్ కచ్చితంగా అమల్లో ఉండేలా చూడాలని, అనవసరంగా గుమిగూడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రతి కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రత కొనసాగించాలని స్పష్టం చేశారు.అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణతో పాటు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పోలీసు సిబ్బందికి





# జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా న్యాయమూర్తి డా. సిహెచ్. వివిఆర్. వరప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, క్షణికావేశంలో ఏర్పడిన వివాదాలను సులభంగా, వేగంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ఒక ఉత్తమ వేదిక అని తెలిపారు. అనవసర వివాదాలకు దూరంగా ఉండి, పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మరియు రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల సమ్మతితో త్వరితగతిన పరిష్కారం పొందేందుకు లోక్ అదాలత్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**రాజీ పడదగిన కేసులు:**

క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో పరస్పర సమ్మతితో రాజీ కుదుర్చుకోవచ్చు.అలాగే, సైబర్ నేరాల విషయంలో రూ.25,000 లోపు నష్టం జరిగిన సందర్భాల్లో, కోర్టు అనుమతితో ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే రీఫండ్ ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి అధికారులు నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచి, వేగవంతమైన న్యాయ పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, కామారెడ్డి అదనపు కలెక్టర్ విక్టర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు, కక్షిదారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# అక్షయ్‌ఖన్నాకు ప్రశాంత్ గ్రీటింగ్స్

## మహాకాళిపై త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటన

బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా కేవలం తన నటనతోనే మాట్లాడతారని, ఆయనతో కలిసి పనిచేయడం తనకు దక్కిన గౌరవమని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రశాంత్ వర్మ ప్రత్యేక పోస్ట్‌ను పంచుకున్నాడు. నిజమైన టాలెంట్‌కు అరుపులు అవసరం లేదని నిరూపించే నటుడు అక్షయ్ ఖన్నా. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, పెర్ఫార్మెన్స్ ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన క్లాస్‌ను చాటుతాయని ప్రశాంత్ వర్మ కొనియాడారు. అలాగే ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న 'మహాకాళి', 'అధీర', మరియు 'జై హనుమాన్' చిత్రాల గురించి త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు. అక్షయ్ ఖన్నా ప్రస్తుతం ప్రశాంత్ వర్మ నిర్మిస్తున్న 'మహాకాళి' చిత్రంలో అసుర గురువు 'శుక్రాచార్యుడి' పాత్రలో నటిస్తున్నారు. ఇది ఆయనకు తెలుగులో తొలి చిత్రం కావడం విశేషం. ప్రస్తుతం అక్షయ్ ఖన్నాకు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయిందని, అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చిందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రశాంత్ వర్మ క్రియేట్ చేస్తున్న ఈ మైథలాజికల్ యూనివర్స్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

# కొత్త సినిమా కోసం మారుతి కసరత్తు

రాజా సాబ్ సినిమాతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన దర్శకుడు మారుతి సైలెంట్ అయ్యారు. ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్‌పై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్ట్‌కు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా, మారుతి తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి రావాలని ఈ దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.





# చెల్లి నిర్మాత...అన్న హీరోగా బరిలోకి

## వరుణ్‌తేజ్ కొత్త సినిమాకు పవన్ క్లాప్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, ఆయన సోదరి నిహారిక కొణిదెల నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'బరి' శనివారం ఘనంగా ప్రారంభమైంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు యువ దర్శకుడు యదువంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అట్టహాసంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ను ఆశీర్వదించారు. ముహూర్తపు సన్నివేశానికి పవన్ కళ్యాణ్ స్వయంగా క్లాప్ కొట్టడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ భావోద్వేగానికి లోనవుతూ, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా పవన్ కళ్యాణ్ హాజరై ఆశీర్వదించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. మెగా ఫ్యామిలీ మొత్తం ఒకే వేదికపై కనిపించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలు, వాస్తవిక కథలు అంటే మలయాళ సినిమాల వైపు చూస్తారనే అభిప్రాయం ఉందని, తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప కంటెంట్ ఉందని, మన సంస్కృతి, మన విలువలను ప్రతిబింబించేలా సినిమాలు తెరకెక్కించగల సామర్థ్యం తమకుందని దర్శకుడు యదువంశీ స్పష్టం చేశారు. గతంలో కొత్త కాన్సెప్ట్‌లతో తెలుగు సినిమాలు సక్సెస్ సాధించిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేస్తూ, 'బరి'తో ప్రేక్షకులను కొత్త అనుభూతి కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదు వంశీ, మొదటి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా 'బరి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ వాలీబాల్ ప్లేయర్ పాత్రలో కనిపించనుండటం విశేషం. సంక్రాంతి 2027 కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# రిషబ్‌శెట్టి సంచలన నిర్ణయం

## హోంబలే ఫిల్మ్స్ సహా పలువురి సోషల్ మీడియా అన్‌ఫాలో

దక్షిణాది సినీ పరిశ్రమలో సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. రిషబ్ శెట్టి చేసిన పని ఇప్పుడు టాలీవుడ్, సాండల్‌వుడ్ ఇండస్ట్రీల్లో హాట్ టాపిక్‌గా మారింది. తనకు బ్రేక్ ఇచ్చిన నిర్మాణ సంస్థతో పాటు అత్యంత సన్నిహితులను కూడా సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేయడం సంచలనంగా మారింది. ప్రత్యేకంగా 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ అధికారిక ఖాతాను రిషబ్ శెట్టి అన్‌ఫాలో చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఆ సంస్థ అధినేత విజయ్ కిరగందూర్ వ్యక్తిగత ఖాతాను మాత్రం ఇంకా ఫాలో అవుతుండటం గమనార్హం. దీంతో సమస్య సంస్థతోనా? లేక నిర్వహణతోనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇది మాత్రమే కాదు, కన్నడ ఇండస్ట్రీలో తనకు అత్యంత సన్నిహితుడైన రాజ్ బి. శెట్టిను కూడా రిషబ్ అన్‌ఫాలో చేయడం మరింత చర్చనీయాంశమైంది. వీరిద్దరూ కలిసి ఎదిగిన స్నేహితులు కావడంతో ఈ పరిణామం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అదేవిధంగా 'కాంతార' చిత్రంలో నటించిన రుక్మిణి వసంత్‌ను కూడా అన్‌ఫాలో చేయడం ఊహాగానాలకు తావిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నెటిజన్లు వివిధ కోణాల్లో చర్చిస్తున్నారు. ఇది నిజంగానే వ్యక్తిగత విభేదాల ఫలితమా? లేక కొత్త సినిమా ప్రమోషన్ కోసం వేసిన స్ట్రాటజీనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే, రిషబ్ శెట్టి కెరీర్ ప్రస్తుతం పీక్స్‌లో ఉంది. కాంతార సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా జై హనుమాన్ చిత్రంలో హనుమంతుడి పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో నటించేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సక్సెస్ సమయంలో టీమ్ సభ్యులను సోషల్ మీడియా నుంచి దూరం పెట్టడం వెనుక అసలు కారణం ఏమిటనేది ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. రిషబ్ శెట్టి ఈ అంశంపై స్పందించే వరకు ఈ సస్పెన్స్ కొనసాగడం ఖాయం.



# దురంధర్-2 ఓ చెత్త సినిమా

## అక్కసు వెళ్లగక్కిన ఓవైసీ

ధురంధర్ 2' సినిమాపై హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ 'తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తున్నప్పటికీ, ఒవైసీ మాత్రం దీనిని ఒక చెత్త సినిమాగా అభివర్ణించారు.ఒక మీడియా సదస్సులో ఒవైసీ మాట్లాడుతూ.. 'ధురంధర్ 2' వంటి మూడు గంటల పనికిరాని సినిమాలను చూసే సమయం తనకు లేదని అన్నారు. ఈ చిత్రం పూర్తిగా హింసను ప్రేరేపించేలా ఉందంటూ ఆయన మండిపడ్డారు. అసలు అది ఒక సినిమానా? అందులో మూడు గంటల పాటు కేవలం బూతులు, హింస తప్ప మరేమీ లేదు' అని ఆయన కొట్టిపారేశారు. ఈ సినిమాలో ముస్లింలను చిత్రీకరించిన విధానంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేయగా.. ఆయన తనదైన శైలిలో హైదరాబాదీ యాసలో స్పందిస్తూ, ఇలాంటి విషయాలను తాను పట్టించుకోనని తేల్చి చెప్పారు.

